## విలేకరులు కావలెను

నవ భారత్ జాతీయ తెలుగు దినపత్రిక గత 14 సం॥లుగా పాఠకుల ఆదరాభిమానాలు పొందుతూ అంచెలంచెలుగా ఎదిగి దినదినాభివృద్ధి చెందుతూ 15వ సం॥లో అడుగు పెట్టి, ప్రతిరోజూ కొన్ని లక్షల మంది వీక్షిస్తున్న, నవ భారత్ జాతీయ తెలుగు దినపత్రికలో తెలంగాణ వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో జిల్లా రిపోర్టర్లుగా పనిచేయుటకు అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కొత్త వారికి కూడా అవకాశం కల్పించబడును.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

జి. వెంకటేశ్వర్లు
నవ భారత్ కో-ఆర్డినేటర్
సెల్: 9849 128 915



NAVA BHARATH Telugu Daily

RNI No.APTEL/2009/28704

# నవభారత్

జాతీయ తెలుగు దినపత్రిక

Click Here
E - PAPER

ఆదివారం | 29-6 - 2025 | హైదరాబాద్ | అల్లంనేని శేషగిరిరావు | సంపుటి: 18 | సంచిక: 244 | పేజీలు : 12 | వెల : 4/-


# 2029లో నియోజకవర్గాల పునర్విభజన

-జంటనగరాల దాహార్తిని తీర్చిన ఘనత పిజెఆర్‌దే
-పిజెఆర్ ఇల్లు జనతా గ్యారేజ్ లాగా ఉండేది
-కంచగచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం
-పిజెఆర్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి





**హైదరాబాద్,జూన్28:**
2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు. పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. కొండాపూర్-గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల పై వంతెనను ప్రభుత్వం నిర్మించింది. రూ.182.72 కోట్ల వ్యయంతో గచ్చీబౌలి నుంచి కొండాపూర్ వరకు వంతెన నిర్మాణం చేపట్టింది. దీంతో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. దీనిని ప్రారంభించిన అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉపాధి కోసం చాలామంది హైదరాబాద్ వస్తుంటారని తెలిపారు పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ప్రజలు ఎప్పుడు పిలిచినా పలికే నాయకుడు పీజేఆర్ అని అభివర్ణించారు. గతంలో పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్‌లా కనిపించేదని గుర్తుచేసుకున్నారు. జంటనగరాల్లో 25 ఏళ్లపాటు పీజేఆర్

# ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కేసీఆర్

## ప్రాజెక్టుల నిర్వహణను పట్టించుకోని నాటి పాలకులు
## జూరాల ప్రాజెక్టును సందర్శించిన మంత్రి ఉత్తమ్




**గద్వాల,జూన్28:**
పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్ట్‌లకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు. శనివారం జూరాల ప్రాజెక్ట్‌ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు సందర్శించారు. ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను, 4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారని... కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానంగా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి

# గడువులోగా ప్రాజెక్టులు నిర్మించాలి : భట్టి



హైదరాబాద్, జూన్ 28 :
రాష్ట్రంలో సింగరేణి కాలరీస్ సంస్థ నిర్మించతలపెట్టిన పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్లకు నిర్ణీత గడువులోగా సంబంధిత శాఖల అనుమతులు తీసుకు ని నిర్మాణ పనులు ప్రారంభించాలని ఉప మఖ్యమంత్రి భట్టివిక్రమార్క సంస్థ యాజమాన్యాన్ని ఆదేశించారు. ప్రజాభవన్‌లో శనివారం పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్లపై ఆయన సమీక్ష నిర్వహించారు. లోయర్ మానేరు డ్యామ్‌లో 300 మెగావాట్లు, మల్లన్నసాగర్‌లో 500 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల నిర్మాణానికి నీటిపారుదలశాఖ అనుమతులు వీలైనంత త్వరగా తీసుకోవాలని ఆదేశించారు. అయిదు జిల్లాల్లో నిర్మించతలపెట్టిన 500 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్ల డీపీఆర్‌ను జూలై నెలాఖరుకల్లా పూర్తి చేయాలన్నారు. రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులు తక్షణమే చేపట్టాలని సూచించారు. ప్రాజెక్టుల పురోగతిని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

# పూరి రథయాత్రలో తొక్కిసలాట

## వందలాది మందికి తీవ్ర గాయాలు
## వివిధ ఆస్పత్రుల్లో వారికిచికిత్స



భువనేశ్వర్,జూన్28: ఒడిశాలోని పూరి జగన్నాథ ఆలయంలో రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 625 మంది గాయపడ్డారు. స్థానిక మీడియా కథనం ప్రకారం చాలా మంది పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిలో మహిళలు, పిల్లలుఎక్కువ మంది ఉన్నారు. వీరంతా ప్రస్తుతం

# వైద్యశాఖకు ప్రతి నెలా 536 కోట్లివ్వండి

## ఆర్థిక మంత్రికి వైద్యశాఖ మంత్రి దామోదర వినతి



హైదరాబాద్, జూన్ 28 : వైద్య ఆరోగ్యశాఖకు ప్రతి నెలా రూ.536 కోట్లు ఇవ్వాలని వైద్యశాఖ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈమేరకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శనివారం సచివాలయంలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కను కలిశారు. ఈ సందర్భంగా ఆయన వైద్యశాఖలో ప్రతి నెలా చెల్లించాల్సిన బిల్లులు రూ.536 కోట్ల వరకు ఉంటున్నాయని భట్టి దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో ఆరోగ్యశ్రీకి రూ.100 కోట్లు, ఔషధాల కొనుగోలుకు రూ.50 కోట్లు, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రూ.186 కోట్లు, రోగుల డైట్‌కు రూ.6.50 కోట్లు, డీఎంఈ పరి?ధిలోని

నవభారత్
ఆదివారం 29 జూన్ 2025

# 2029లో నియోజకవర్గాల పునర్విభజన

శకం నడిచిందని గుర్తుచేసుకున్నారు. పీజేఆర్ మంత్రిగా ఉన్నప్పుడే హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు. హైటెక్ సిటీని ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరిచారు. ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలని కోరారు. అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కొందరూ అడ్డుకునే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'హైదరాబాద్‌లో ఆర్టీసీ డీజిల్ బస్సులు ఉండొద్దని నిర్ణయించాం. డీజిల్ బస్సులను జిల్లాలకు తరలించాలని ఆదేశించాం. హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపు ఇస్తున్నామని అన్నారు. ఆటోలు కూడా సిఎన్‌జి ఎలక్ట్రిక్ వెర్షన్‌లోకి మారాలి. హైదరాబాద్ నగరంలో అనేక నాలాలు, చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఆక్రమణలకు గురైన వాటిని హైడ్రా ద్వారా తొలగిస్తున్నాం. ఎన్ కన్వెన్షన్‌లో రెండెకరాలను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించి.. నటుడు నాగార్జున నిజమైన హీరో అనిపించుకున్నారు. రంగారెడ్డి జిల్లాకు శ్రీధర్‌బాబును ఇన్‌చార్జి మంత్రిగా చేశాం. రంగారెడ్డి జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలి. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం సహకరించడం లేదు. రేపు అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు.. మరోసారి కలిసి విజ్ఞప్తి చేస్తాం. రాజకీయాలు వదిలేసి హైదరాబాద్ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం.నేను దాదాపు 35 సార్లు ఢిల్లీ వెళ్లా. ప్రధాని సహా అనేకమంది కేంద్రమంత్రులను కలిశా. కానీ
రాష్ట్రానికి కేంద్రం నుంచి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదు. హైదరాబాద్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏం ఇచ్చారు. ఈ విషయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలోచించుకోవాలి. తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చారు. కేంద్రం నుంచి బీజేపీ నేతలు ఏం తెచ్చారో చెప్పగలరా' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 3 లేయర్లుగా తెలంగాణను విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి. కాలుష్యం కారణంగా నేడు దిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షం వస్తే చెన్నై అతాలాకుతలమవుతోంది, బెంగళూరు నగరం ట్రాఫిక్‌లో చిక్కుకుంటోంది. దిల్లీ, చెన్నై, బెంగళూరు నుంచి మనం నేర్చుకోవాలి. హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాం. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపించే చర్యలు చేపట్టాం. నగరంలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నాం. నాలాలు కబ్జాలకు గురవడం వల్లే నగరంలో ముంపు తీవ్రత పెరిగింది.
చెరువుల్లో అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చి వేసింది. వరద నీళ్లు వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారు. బతుకమ్మకుంటను భారాస నాయకులు ఆక్రమించుకుంటే.. కబ్జా నుంచి విడిపించాం. హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా మారబోతోంది. అందరికీ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం వస్తుంది' అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కేసీఆర్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు.
రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రెన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.
నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నె÷-టటెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నె÷-టటెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నె÷-టటెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు. ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్ట్‌లపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. ఇరిగేషన్ శాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాలు ముందుగా రావడంతో జూరాల ప్రాజెక్ట్ పనులు పూర్తి కాలేదని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాల నేతలు ప్రజలను భయాందోళనకు గురి చేశారని చెప్పారు. కాళేశ్వరం కుంగిపోతే ఏమికాదని మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు జూరాలపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ÷ర్ అయ్యారు. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూసిన.. వారు నమ్మరని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

# అమృత్ స్కీమ్ కింద తాగునీరు పైప్‌లైన్ పనులు

### రూ.5,350 కోట్ల విలువైన పనులకు టెండర్లు ఆహ్వానం
### వీలైనంత త్వరగా లబ్దిదారులకు టిడ్కో ఇళ్లు
### మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు



అమరావతి,జూన్28): అమృత్ స్కీమ్ కింద తాగునీరు పైప్‌లైన్ పనులకు టెండర్లు పిలిచామని సీఎం చంద్రబాబు తెలిపారు.వారంలో రూ.5,350 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలుస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. గుంటూరు, విశాఖపట్నంలో చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మున్సిపల్, పురపాలక శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉండవల్లి నివాసంలో సమీక్షకు మంత్రి నారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. నెల్లూరు, రాజమండ్రి ప్లాంట్లకు టెండర్లు పూర్తి అయ్యాయని చెప్పారు. కడప, కర్నూలు, విజయవాడ, తిరుపతి ఎ÷-లాంట్లకు త్వరలో టెండర్లు పిలుస్తామని అన్నారు. మున్సిపాలిటీల్లో ఆధునిక యంత్రాల కొనుగోలుకు రూ.225 కోట్లు కేటాయించామని తెలిపారు. వీలైనంత త్వరగా లబ్దిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. మున్సిపల్ శాఖలో అనేక అంశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించామని మంత్రి నారాయణ వెల్లడించారు. ఈ సమావేశానికి
సంబంధించిన వివరాలను మీడియాకు మంత్రి నారాయణ తెలిపారు. టిడ్కో ఇళ్లను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేసి లబ్దిదారులకు అందిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనుల కోసం 2014 నుంచి 2019 మధ్య కేంద్ర ప్రభుత్వం నుంచి అనేక నిధులను తీసుకువచ్చామని వెల్లడించారు మంత్రి నారాయణ. రూ.5800 కోట్లు నిధులు, రూ.3000 కోట్ల స్వచ్ఛభారత్ నిధులకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం వచ్చిందని మంత్రి నారాయణ గుర్తుచేశారు. గత జగన్ ప్రభుత్వం రాష్ట్ర వాటా ఇవ్వకపోవడంతో మధ్యలోనే నిధులు నిలిచిపోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ఇబ్బందులను పరిష్కరించి కేందప్రభుత్వం నుంచి మళ్లీ నిధులు తీసుకువస్తున్నామని వివరించారు. అమృత్ స్కీమ్ ద్వారా తాగునీరు పైప్‌లైన్ పనుల కోసం నిన్ననే టెండర్లు పిలిచామని స్పష్టం చేశారు. ఈ పనులు పూర్తయితే 85 శాతం ప్రతి ఇంటికీ నేరుగా నదులు, కాలువల ద్వారా నీరు అందుతోందని అన్నారు. ౦ఎఃఃి నుంచి రూ.5350 కోట్లకు సంబంధించిన పనులకు వారం రోజుల్లో టెండర్లు పిలుస్తామని తెలిపారు మంత్రి నారాయణ. యా నిధులకు రాష్ట్ర వాటా ఇచ్చేలా ఆర్థిక శాఖకు సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారని మంత్రి నారాయణ తెలిపారు. శుద్ధి చేసిన నీటిని డ్రైన్లలోకి వదిలేలా 2029లోగా వందశాతం ఃఖలు నిర్మిస్తామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం వదిలేసిన లెగసీ వేస్ట్‌ను అక్టోబర్ 2వ తేదీ నాటికి పూర్తిగా తొలగిస్తామని చెప్పుకొచ్చారు. 2014 నుంచి 2019 మధ్యలో 10 వేస్ట్ టు ఎనర్జీ ఎ÷-లాంట్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని అన్నారు. ప్రస్తుతం గుంటూరు, విశాఖపట్నం ప్లాంట్‌లలో 2800 టన్నుల చెత్త నుంచి విద్యుత్ తయారు చేస్తున్నారని మంత్రి నారాయణ చెప్పారు. నెల్లూరు, రాజమండ్రిప్లాంట్‌లకు టెండర్లు పూర్తి అయ్యాయని మంత్రి నారాయణ వెల్లడించారు. కడప, కర్నూలు, విజయవాడ, తిరుపతిలో ఎ÷-లాంట్‌ల ఏర్పాటుకు త్వరలో టెండర్లు పిలుస్తామని అన్నారు. ఈ ఎ÷-లాంట్‌లు పూర్తయితే 7500 టన్నుల చెత్తని ప్రతిరోజూ విద్యుత్ తయారీకి పంపిస్తున్నామని తెలిపారు. మిగిలిన 500 టన్నుల చెత్తను వివిధ రూపాల్లో సేకరిస్తామని చెప్పారు. మున్సిపాలిటీల్లో పారిశుధ్య నిర్వహణ కోసం కంపాక్టర్లు, స్వీపింగ్ మెషీన్ల కొనుగోలు కోసం రూ.225 కోట్లు కేటాయించామని ప్రకటించారు. అవుట్ సోర్సింగ్ కార్మికుల సమ్మెపై మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనుల కోసం 2014-19 మధ్య కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చామని గుర్తు చేశారు. రూ.5,800 కోట్ల ఏఐఐబీ నిధులు, రూ.300 కోట్ల స్వచ్ఛభారత్ నిధులకు ఆమోదం వచ్చిందని వెల్లడించారు. గత ప్రభుత్వం రాష్ట్ర వాటా ఇవ్వకపోవడంతో మధ్యలోనే నిధులు నిలిచిపోయాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సమస్యలు పరిష్కరించి మళ్లీ నిధులు తీసుకొస్తున్నామన్నారు. అమృత్ స్కీమ్ ద్వారా తాగునీటి పైప్‌లైన్ పనుల కోసం నిన్న టెండర్లు పిలిచామని తెలిపారు.

## తాటికాయ గ్రామంలో అమానవీయం

హనుమకొండ,జూన్28: జిల్లాలో అత్యంత అమానవీయ ఘటన చోటు చేసుకుంది. ఓ మహిళను వివస్త్రను చేసి చిత్రవధ చేసిన ఘటన వెలుగు చూసింది. ధర్మసాగర్ మండలం తాటికాయలలో ఈ దారుణం జరిగింది. వివాహేతర సంబంధం పెట్టుకుందని ఓ మహిళను ఇనుప గ్రిల్స్ కట్టి, వివస్త్రను చేసి జననాంగాలపై జీడి పోసి చిత్రవధకు గురి చేశారు. తప్పు చేశామని క్షమించాలని వేడుకున్నా కూడా వినకుండా దాడి చేశారు. ఈ ఘటనపై సుమోటోగా కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.తాటికాయల గ్రామానికి చెందిన యువతితో మునుగు మండలం బోలోలుపల్లికి చెందిన రాజుకు పదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు సంతానం. అయితే ఇటీవల కాలంలో రాజు.. మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. పదిరోజుల క్రితం ఇద్దరు కలిసి గ్రామం నుంచి పారిపోయారు. వీరిద్దరి కోసం గాలించిన రాజు కుటుంబసభ్యులు ఎట్టకేలకు వారిని వెతికి పట్టుకుని తాటికాయల గ్రామానికి తీసుకొచ్చారు. ఆపై మహిళ పట్ల అత్యంత కిరాతకంగా వ్యవహరించారు. ఆమెను ఇనుప గ్రిల్స్‌కు కట్టి వివస్త్రను చేసి జననాంగాలపై జీడి పోసి దారుణంగా చిత్రవధ చేశారు. తరువాత ఇద్దరికీ గుండు గీయించారు. ఐదు రోజుల క్రితం జరిగిన ఈ ఘటన నేడు వెలుగులోకి వచ్చింది. ఈ దారుణ ఘటన అనంతరం రాజు, మహిళ కనిపించకుండా పోయారు. మహిళపై దాడి దృశ్యాలను కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది కాస్తా వైరల్‌గా మారింది. దీంతో ధర్మసాగర్ పోలీసులు తాటికాయల గ్రామానికి చేరుకుని దాడిలో పాల్గొన్న కుటుంబసభ్యుల వివరాలను సేకరించారు. మహిళను చిత్ర హింసలకు గురిచేసిన కుటుంబాన్ని అదుపులోకి తీసుకున్నారు. అలాగే కనిపించకుండా పోయిన రాజు, మహిళ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.2

## పూరి రథయాత్రలో తొక్కిసలాట

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో జర్నలిస్టులు కూడా ఉన్నారని వార్తలొస్తున్నాయి. రథయాత్రను లాగుతున్న తాళ్లను పట్టుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ముందుకు రావడం వల్ల తొక్కిసలాట జరిగి ఒకరిపై ఒకరు పడిపోయారని మీడియా పేర్కొంది. ÷-షతగాత్రులలో దాదాపు 70 మంది పూరి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వారిలో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. మిగిలిన వారు స్థానిక ఆసుప్రతుల్లో చికిత్స తీసుకుంటున్నారు. బాలగండి ప్రాంతానికి సమీపంలో జరిగిన రథయాత్రలో అనేక మంది గాయపడ్డారని వర్గాలు తెలిపాయి. కాగా, ఈ ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ స్పందించారు. గాయపడిన వారికి చికిత్స అందించే విధంగా ఏర్పాట్ల చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## వైద్యశాఖకు ప్రతి నెలా 536 కోట్లివ్వండి

ఐఎఫహెచ్ఎస సేవలకు రూ.22 కోట్లు, విద్యుత్ చార్జీలకు రూ.10 కోట్లు, డాక్టర్ల స్టైపెండ్ (పీజీ, ఎస్ఆర్స్)కు రూ.47 కోట్లు, సివిల్ వర్క్సకు రూ.100 కోట్లు, ఇతరత్రాలకు కలిపి మొత్తం రూ.536 కోట్లు అవుతున్నాయని భట్టికి వివరించారు. సానుకూలంగా స్పందించిన ఆర్థిక మంత్రి ప్రతి నెలా ఈ కనీస మొత్తాన్ని విడుదల చేసేందుకు అంగీకరించినట్లు వైద్యవర్గాలు వెల్లడించాయి.

## 44 మంది డీఎస్పీల బదిలీలు

హైదరాబాద్, జూన్ 28 : తెలంగాణలో 44 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. చాలా కాలం నుంచి వెయిటింగ్‌లో ఉన్న వారికి పోస్టింగ్‌లు ఇచ్చారు. లా అండ్ ఆర్డర్ విభాగానికి సంబంధించి కేవలం ఐదుగురికి మాత్రం పోస్టింగ్‌లు లభించాయి.

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఆసిఫనగర్ ఏసీపీగా బి. కిషన్ కుమార్, మీర్‌చౌక్ ఏసీపీగా జి.శ్యామ్ సుందర్, కల్వకుర్తి ఎస్‌డీపీఓగా సాయిరెడ్డి వెంకటరెడ్డి, యాదగిరిగుట్ట ఏసీపీగా విజయ్‌కుమార్, మహదేవ్‌పూర్ ఎస్‌డీపీఓగా సూర్యనారాయణలను నియమించారు. మిగతా వారికి ఇంటెలిజెన్స్, ఎస్‌బీ, ట్రాఫిక్, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, సీఐడీ, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరోలో పోస్టింగులు ఇచ్చారు.

## గడువులోగా ప్రాజెక్టులు నిర్మించాలి : భట్టి

కాగా, ఇటీవల ఓ ప్రమాదంలో సింగరేణి కార్మికుడు పెండ్రి రంజిత్ కుమా ర్ మృతి చెందగా అతడి కుటుంబానికి రూ.1.20 కోట్ల ప్రమాద బీమా చెక్కును ఉప ముఖ్యమంత్రి అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ డీజీఎం నీలాక్షి సింగ్, రీజినల్ మేనేజర్ సురేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శుభాంశు శుక్లాతో ప్రధాని మోడీ సంభాషణ

### రోదసీ యాత్ర నవశకానికి నాంది అని వెల్లడి

న్యూఢిల్లీ,జూన్28 శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణాన్ని.. భారత మానవసహిత యాత్ర 'గగన్‌యాన్'కు తొలి అడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. శుక్లా చరిత్రాత్మక యాత్ర కేవలం రోదసికే పరిమితం కాలేదని, వికసిత్ భారత్ వైపు సాగుతున్న ప్రయాణానికి కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. 'అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతో ప్రధాని మోదీ శనివారం వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా 'భారత్ మాతా కీ జై' నినాదాలతో 'ఐఎస్ఎస్' మార్మోగింది. 'మిషన్‌లో భాగంగా మీరు ప్రస్తుతం భారత్‌కు చాలా దూరంగా ఉన్నప్పటికీ.. దేశవాసుల హృదయానికి దగ్గరగా ఉన్నారు. మీ రోదసి ప్రయాణం నవ శకానికి నాంది. అంతరిక్షాన్ని అన్వేషించాలనే విద్యార్థుల సంకల్పాన్ని ఇది మరింత బలోపేతం చేస్తుంది' అని శుభాంశును ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే శుభాంశు స్పందిస్తూ.. ఇదంతా తానొక్కడి ఘనత కాదని, యావత్ దేశం సమష్టి విజయమని చెప్పారు. 'భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉంది. ఇక్కడినుంచి మొదటిసారి మన దేశాన్ని చూసినప్పుడు.. అది మ్యాప్‌లో కంటే చాలా పెద్దదిగా, గొప్పగా కనిపించింది. ఈ భూమి అంతా మన నివాసంగా, మనమంతా దాని సభ్యులుగా అనిపిస్తోంది. సరిహద్దులు, విభజన రేఖలు లేని ఏకత్వ భావన కలుగుతోంది' అని అన్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఫాల్కన్-9 రాకెట్ ద్వారా భారత్‌కు చెందిన శుభాంశు శుక్లా సహా పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ -విస్నీవ్‌స్కీ (పోలండ్), టిబర్ కపు (హంగరీ)లు అంతరిక్షంలోకి వెళ్లారు. భారత కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు అమెరికాలోని కెనడీ అంతరిక్ష కేంద్రం నుంచి బయలుదేరిన వీరి వ్యోమనౌక.. గురువారం సాయంత్రం 'ఐఎస్ఎస్'కు చేరుకుంది. డాకింగ్ అనంతరం వీరంతా అందులోకి ప్రవేశించారు. ఈ మిషన్‌లో భాగంగా 14 రోజులపాటు అక్కడే గడపనున్నారు.

## గిగ్ వర్కర్ల కోసం బోర్డు ఏర్పాటు యోచన

### ఉత్తమ పాలసీ ద్వారా వారికి రక్షణ
### కార్మికశాఖ మంత్రి వివేక్ వెల్లడి

హైదరాబాద్,జూన్28: రాష్ట్రంలో గిగ్ వర్కర్లకు ఉత్తమ పాలసీని తీసుకొస్తామని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. తెలంగాణ గిగ్ వర్కర్ పాలసీ దేశానికే రోల్ మోడల్ అయ్యేలా చూస్తామని ఆయన తెలిపారు. త్వరలోనే గిగ్ వర్కర్లకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఓ బోర్డును ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తోందని ఆయన అన్నారు. రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లో ఇప్పటికే గిగ్ వర్కర్లకు ప్రత్యేకంగా ఓ చట్టాన్ని రూపొందించారని ఆయన గుర్తు చేశారు. త్వరలో తెలంగాణలో కూడా అదే చేయబోతున్నాయని మంత్రి వివేక్ స్పష్టం చేశారు. శుక్రవా రం గి గ్ వర్కర్ల సమస్యలపై సంబంధిత అధికారులతో సచివాలయంలో మంత్రి వివేక్ సమీక్ష స మావేశం నిర్వహించారు. గిగ్ వర్కర్ల సమస్యలు, వారి నుంచి వచ్చిన సూచనల గురించి అధికారులతో మంత్రి చర్చించారు. అనంతరం ఆయన మీ డియాతో మాట్లాడుతూ గిగ్ కార్మికులు చాలా స మస్యలు ఎదుర్కొంటున్నారని వాళ్లకు హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గిగ్ వర్కర్లకు రిజిస్ట్రేషన్ సిస్టమ్‌ను తీసుకొస్తామని ఆయన చెప్పారు. యాజమాన్యాలు, గిగ్ వర్కర్ల నుంచి 66 సూచనలు, సలహాలు వచ్చాయని వాటిపై చర్చించి ఎలాంటి సాయం చేయాలన్న దానిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి వివేక్ పేర్కొన్నారు. గిగ్ వర్కర్ల సమస్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ భారత్ సమ్మిట్‌లో మాట్లాడారని అలాగే గిగ్ వర్కర్లకు న్యాయం చేయాలని సూచించారని ఆయన తెలిపారు. గిగ్ వర్కర్ల సమస్యలపై కేబినెట్‌లో చర్చిస్తామని ఆయన పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే గిగ్ వర్కర్లతో మాట్లాడారని మంత్రి వివేక్ గుర్తు చేశారు. గిగ్ వర్కర్ల పాలసీపై కేబినెట్‌లో చర్చించి అసెంబ్లీలో చట్టం తీసుకొస్తామని ఆయన తెలిపారు. గిగ్ వర్కర్లకు కనీస వేతనం వచ్చేలా కృషి చేస్తామని మంత్రి వివేక్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో నాలుగున్నర లక్షల గిగ్ వర్కర్లు ఉన్నారని, కొత్త యాక్ట్ వాళ్లకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త యాక్ట్‌లో భాగంగా 2 శాతం సెస్ వినియోగదారులు లేదా కంపెనీ యాజమాన్యం భరించాలన్న ప్రతిపాదనను బిల్లులో పొందుపరుస్తామని మంత్రి వివేక్ పేర్కొన్నారు.

నవభారత్
జాతీయ తెలుగు దినపత్రిక
ఆదివారం 29 జూన్ 2025

# సంపాదకీయం

## ఈ సంప్రదింపులు సార్థకమయ్యేనా

ప్రతి మంత్రిత్వ శాఖకు ఒక సంప్రదింపుల సంఘం ఉంటుంది. పార్లమెంటు ఉభయసభలలోని ఎంపీలను ఈ కమిటీలో సభ్యులుగా నామినేట్ చేస్తారు. అన్ని పార్టీలకు విధిగా ప్రాతినిధ్యముంటుంది. జూన్ 2024లో 18వ లోక్‌సభ ఏర్పాటైన తరువాత ఆర్థిక మంత్రిత్వశాఖ తన సంప్రదింపుల సంఘ సమావేశాన్ని ప్రప్రథమంగా ఈ జూన్ 19న నిర్వహించింది. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సంక్లిష్ట సమస్యలను సాకల్యంగా పరిశీలించి, పరిష్కారాలు కనుగొనేందుకు ప్రభుత్వం ఈ సంఘాన్ని ఉపయోగించుకుంటే ఆ సంప్రదింపులు నిస్సందేహంగా ప్రయోజనకరమవుతాయి. ఆర్థిక మంత్రి ఈ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు. %ఈ నెల 19న జరిగిన సమావేశం లాంఛనప్రాయమైనది. ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు (సీఈఏ) 19 స్లైడ్‌ల పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. సభ్యుల నుంచి వ్యాఖ్యలు, అభిప్రాయాలను ఆహ్వానించారు. ఆర్థికశాఖ కార్యదర్శి వాటన్నిటినీ ప్రశస్తంగా సంగ్రహించారు. అయితే సభ్యుల విమర్శలకు సమాధానమివ్వలేదు, సందేహాలకు వివరణ ఇవ్వలేదు. ఆర్థిక మంత్రి ముగింపు ప్రసంగం చేశారు. ఏ సమస్య విషయమై కూడా సంప్రదింపులు జరపనే లేదు! అయితే సీఈఏ తన పవర్ పాయింట్ ప్రజంటేషన్ సందర్భంగా నాలుగు సమస్యలపై సభ్యులు సూచనలు ఇవ్వాలని కోరారు. అవి: (1) వ్యవసాయ ఉత్పాదకతను మరింతగా మెరుగుపరిచేందుకుబీ (2) నిబంధనలను పాటించడంలో కష్ట నష్టాలను తగ్గించేందుకు ఉద్దేశించిన డీ రెగ్యులేషన్ అజెండాబీ (3) మన ఉపాధి శిక్షణా కార్యక్రమాలను కృత్రిమ మేధ, కొత్త సాంకేతికతల ఆధారిత అంతరాయాలను అధిగమించేందుకు అణుగుణంగా రూపొందించుకుని అమలుపరచటంబీ (4) ఆర్థిక వ్యవస్థ అధికారికీకరణను వేగవంతం చేయడం ఎలా... అన్న అంశాలపై సీఈఏ సభ్యుల సూచనలను ఆహ్వానించారు.

మంచి అభ్యర్థన, సందేహం లేదు. అయితే నేను అక్కడికక్కడే వెన్వెంటనే సూచనలు చేయదలుచుకోలేదు. ఆ తరువాత ఆ నాలుగు అంశాలపైన బాగా ఆలోచించాను. ఇవిగో ఇవీ నా సూచనలు: సీఈఏ పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లోని ఒక స్లైడ్‌లో కనీస మద్దతు ధర, పీఎమ్%–%కిసాన్, పీఎమ్–ఫసల్ బీమా, కేసీసీ, ఫుడ్ పార్క్స్,... ఇవన్నీ వ్యవసాయ ఉత్పాదక సామర్థ్యాన్ని, దిగుబడులను పెంపొందించేందుకు ఉద్దేశించినవి. మరో స్లైడ్‌లో ప్రధాన పంటల దిగుబడుల్లో పెరుగుదల వివరాలు ఇచ్చారు. ప్రతి ప్రధాన పంట విషయంలోను 2013%–14, 2023–%24 సంవత్సరాల మధ్య ప్రతి హెక్టారుకు దిగుబడుల సగటు పెరుగుదల, ఉత్తమ గరిష్ఠ పెరుగుదల అంకెలు ఇచ్చారు. నిజానికి 2013%–%14 నుంచే కాదు, 1965లో హరిత విప్లవం ప్రారంభమైన నాటి నుంచీ ఉత్పాదకత పెరుగుదలను ప్రపంచ ప్రమాణాలతో కొలవడం జరుగుతోంది. ఉదాహరణకు హెక్టారుకు గోధుమ, వరి దిగుబడుల విషయాన్ని చూద్దాం. (అంకెలు అన్నీ కిలోల్లో) గోధుమ విషయంలో మన సగటు దిగుబడులు 3,559 కాగా గరిష్ఠ దిగుబడులు 5,045 కాగా ప్రపంచ సగటు 3,548. అయితే గరిష్ఠ దిగుబడులు యూరోపియన్ యూనియన్, ఈజిప్ట్‌లలో 6,500 నుంచి 7,700 దాకా ఉన్నాయి. వరి విషయానికి వస్తే మన సగటు దిగుబడులు 2,882, గరిష్ఠ దిగుబడులు 4,516 కాగా ప్రపంచ సగటు 3,548. ప్రపంచ గరిష్ఠ దిగుబడులు చైనాలో 6,500గా ఉన్నాయి.

మరో ఉత్పాదకత కొలమానం కూడా ఉన్నది: రైతు/ రైతు కూలీ సగటు ఉత్పాదకత. భారత జనాభాలో 58 శాతం మంది వ్యవసాయం, వ్యవసాయ సంబంధిత కార్యకలాపాలపై ఆధారపడి ఉన్నారు (చైనా జనాభాలో కేవలం 22 శాతం మంది మాత్రమే వ్యవసాయంపై ఆధారపడుతున్నారు). ఈ కారణంగా రైతు సగటు ఉత్పాదకత మన దేశంలో తక్కువగా ఉంటోంది. సగటు రైతు పేదవాడు మాత్రమే కాదు, రుణ భారంతో కుంగిపోతున్న కుటుంబీకుడు కూడా.రైతులు ఒక్కొక్కరి ఉత్పాదకత సామర్థ్యాన్ని పెంపొందించేందుకు వ్యవసాయేతర రంగాలలో ఉద్యోగాలు సృష్టించి వ్యవసాయ రంగం నుంచి లక్షలాది రైతులు, రైతుకూలీలను వ్యవసాయేతర జీవనోపాధుల్లోకి పంపడం. అయితే పట్టణ, నగర ప్రాంతాలలో నిరుద్యోగిత ఇప్పటికే చాలా అధిక శాతంలో ఉంది. వస్తు తయారీరంగంలో పరిస్థితులు సజావుగా లేవు. ఈ కారణంగా వ్యవసాయదారులు ఇతర రంగాలకు వలసపోయేలా చేయడమనేది ఒక అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కు చందంగా ఉంది. నిజానికి వ్యవసాయేతర రంగాలలోని శ్రామికులు ఇటీవలికాలంలో వ్యవసాయరంగానికి తిరిగి వెళ్లినట్టు విశ్వసనీయమైన సమాచారం ఉంది. ఈ అంశంపై ఇదీ నా సూచన: వృద్ధిరేటును శీఘ్రగతిన పెంపొందించి, తయారీరంగాన్ని విస్తరింపచేయాలి. 2014%–%15 ఆర్థిక సంవత్సరం తరువాత మోదీ ప్రభుత్వం పారిశ్రామిక రంగంపై నియంత్రణ మరింతగా పెంచింది. ఆర్బీఐ, కంపెనీ వ్యవహారాల మంత్రిత్వశాఖ, వాణిజ్య మంత్రిత్వ శాఖ, ఆదాయ పన్ను విభాగం, యూజీసీ, ఇంకా ప్రతి మంత్రిత్వశాఖ, ప్రభుత్వ విభాగం కూడా వందలాది పేజీల నియమ నిబంధనలను రూపొందించి అమలుపరుస్తున్నాయి. పాత నియంత్రణ వ్యవస్థ 'క్రమబద్ధీకరణల' రూపంలో తిరిగివచ్చింది. భారతదేశంలో వ్యాపారం చేయడమంటే నియమ నిబంధనలు, ప్రభుత్వ ఆదేశాలను సవాల్ చేయడం, న్యాయస్థానాలు, ట్రిబ్యునల్స్‌లో ఉపశమనాలకు ప్రయత్నించడమే. జీఎస్టీ చట్టాలు వ్యాపార సంస్థలపై ఈ భారాలను మరింతగా పెంచాయి. జీఎస్టీ రేట్లు అధిక స్థాయిలో ఉండడం స్వతహాగా శుభస్కర విషయం కాదు. అందునా జీఎస్టీ చట్టాల కింద నియమ నిబంధనలు, నోటిఫికేషన్లు మరిన్ని అవస్థలకు కారణమవుతున్నాయి. ఆదాయపు పన్ను శాఖ, కస్టమ్స్, డీజీఎఫ్‌టీ, జీఎస్టీ విభాగాలు చట్టాలకు చెబుతున్న భాష్యాలు, వాటిని అమలుపరుస్తున్న తీరు తెన్నులు ఏ వ్యాపార సంస్థకైనా వదలని పీడకలలుగా పరిణమించాయి. ప్రతి వ్యాపారస్తుడు చట్ట అతిక్రమణకు పాల్పడినవాడుగా, ప్రతి చార్టర్డ్ అకౌంటెంట్ సహాపరాధి, ప్రతి న్యాయవాది తోడుదొంగ అయినట్టుగా సీబీఐ, ఈడీ, డీఆర్ఐ, జీఎస్టీ, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎస్‌ఎఫ్ఐఓ వ్యవహరిస్తున్నాయి! వాణిజ్యం, పరిశ్రమలు ఆర్థికాభివృద్ధి చోదకశక్తులుగా భావిస్తే వాటికి ఊపిరాడకుండా చేస్తున్న పరిస్థితులను తొలగించాలి. ఈ అంశంలో ఇదీ నా సూచన: ప్రతి మంత్రిత్వశాఖ, ప్రతి ప్రభుత్వ విభాగమూ తాము రూపొందించిన నియమనిబంధనల పత్రాలను దహనం చేయాలి.

యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిపోర్ట్స్ చదవండి. పాఠశాల బాలల్లో పఠన, లేఖన సామర్థ్యాలు, గణిత కౌశలాలు ఎంత అధ్వాన్నంగా ఉన్నాయో విశదమవుతుంది. నాసిరకం విద్యా ప్రమాణాలతో జీవితంలోకి ప్రవేశించిన వారికి అధునాతన సాంకేతికతలను ఉపయోగించుకునే నైపుణ్యాలు ఉంటాయా? సమాజాభివృద్ధికి దోహదం చేయడం విశ్వవిద్యాలయాల కర్తవ్యం. జ్ఞాన వికాసానికి, కొత్త ఆవిష్కరణలకు అవి తోడ్పడాలి. మరి యూజీసీ, ఎన్‌టీఏ, న్యాక్‌లు విశ్వవిద్యాలయాలు తమ విధ్యుక్తధర్మాలను సమర్థంగా నిర్వర్తించేందుకు సహాయపడుతున్నాయా? ప్రతిభావంతులైన అధ్యాపకులు, పరిశోధకులు, విద్వజ్జనులు విదేశాలకు వలసపోక తప్పని పరిస్థితులు కల్పిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధుల మంజూరును నిలిపివేస్తూ లేదా జాప్యం చేస్తూ విశ్వవిద్యాలయాలు తమ విధులు నిర్వర్తించకుండా అవరోధాలు సృష్టిస్తున్నాయి. దేశవ్యాప్తంగా అనేక విశ్వవిద్యాలయాలలో వేలాది అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని ఎప్పుడు భర్తీ చేస్తారు? అక్టోబర్ 31, 2024న పార్లమెంటులో ప్రభుత్వం ఇచ్చిన ఒక సమాధానం ప్రకారం కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో 5,182 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ సమస్యకు పరిష్కారం ఆర్థిక మంత్రిత్వశాఖ అధికారాల పరిధిలో లేదని నేను భావిస్తున్నాను. ఈ అంశంపై ఇదీ నా సూచన: తాను నిర్వర్తించవలసిన పనుల జాబితా నుంచి సీఈఏ ఈ అంశాన్ని తొలగించాలి. ప్రభుత్వ ప్రధాన సలహాదారు 'ఆర్థిక వ్యవస్థ అధికారికీకరణ' అన్నారు. అంటే ఏమిటి? అనియత రంగంలో నిర్వర్తించే ఆర్థిక కార్యకలాపాల (ఉదాహరణకు మధ్యతరగతి కుటుంబాలలో పనివాళ్ల సేవలు మొదలైనవి)ను అధికారికీకరణ చేయాలని సీఈఏ అభిలషిస్తున్నారా? ఈ అంశంపై స్పష్టత లేదు. నేను చేయగల సూచన ఏదీ లేదు. చివరగా ఒక మాట: నా ఈ సూచనలు ఆమోదించండి లేదా తిరస్కరించండి. అయితే ఎట్టిపరిస్థితులలోను వాటిని ఉపేక్షించవద్దు.

# పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

### 100 డయల్ నకు ఫోన్ రాగానే తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా ఉండాలి

### అశ్వాపురం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు .

**నేటి కేసరి భద్రాద్రి కొత్తగూడెం జూన్ 28.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం అశ్వాపురం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి జిల్లా ఎస్పీ కి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబ ాటులో ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,సీఐ అశోక్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.









## గుత్తి కోయ గుంపులకు రైన్ కోట్, దుస్తులు పంపిణీ

### సిఐ శ్రీనివాస్, ఎస్ ఐ రాజు కుమార్.





**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ జూన్ 28:**

ఏటూరునాగారం మండలంలోని వీరాపురం గుత్తి కోయ గుంపులో ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ రాజకుమార్ రాబోయే వర్షాకాలంలో రైన్ కోట్ కవర్స్ అవసరం ఉన్నందున వారికి దుస్తులు రైన్ కోట్ కవర్స్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సంతోష్ భార్గవ్, కానిస్టేబుళ్లు శోభన్,గోపి,విక్రమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు: దుబ్బాక సిఐ శ్రీనివాస్.

**నవభారత్ దుబ్బాక జూన్ 28.**




ఫర్టిలైజర్ దుకాణాల్లో యజమానులు రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని, కల్తీ విత్తనాలమ్మితే కఠిన చర్యలు తప్పవని దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం దుబ్బాక సిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. లైసెన్సు కలిగిన ఫర్టిలైజర్ దుకాణాల్లో మాత్రమే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేయాలని, కొన్నవాటికి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు వాడడం వల్ల భూమి సారవంతం కోల్పోయి దిగుబడి తగ్గి, రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. ప్రతి ఫర్టిలైజర్ దుకాణంలో విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల నిల్వల వివరాలను, నాణ్యత ప్రమాణాలను ధరల పట్టికలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. అధిక ధరలకు విత్తనాలను, ఎరువులను విక్రయించినా, బ్లాక్ మార్కెట్కు తరలించిన చర్యలు తప్పన్నారు. ప్రస్తుతం శాస్త్ర సాంకేతికత అభివృద్ధి చెందిన నేటి తరంలో సైబర్ నేరాల పట్ల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలికగా డబ్బులు సంపాదించాలనే ఆశతో, ఉద్యోగాల పేరుతో పలువురు సైబర్ మోసగాళ్ల బారిన పడి డబ్బులు కోల్పోతున్నారన్నారు.ప్రతి పాఠశాలకు 100 మీటర్ల దూరం వరకు పాన్ షాప్స్, దుకాణాలు ఉండకూడదని, ఎవరైనా మత్తు పదార్థాలను, నిషేధిత గుట్కాలను విక్రయిస్తే పోలీసులకు తక్షణమే సమాచారం అందించాలన్నారు

## రైల్వే ఇన్స్టిట్యూట్ ఎన్నికల్లో ఇంజనీరింగ్ మెంబర్ గా ఎన్నికైన కర్రె బిక్షపతి



**రామన్నపేట జూన్ 28నవ భారత్**

నల్లగొండ రైల్వే ఇన్స్టిట్యూట్ ఎన్నికల్లో వెల్లంకి గ్రామానికి చెందిన కర్రె బిక్షపతి ఇంజనీరింగ్ మెంబర్ గెలుపొందడం జరిగింది. సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బలపర్చిన అభ్యర్థిగా జిల్లా పరిధిలో పగిడిపల్లి నుండి జాన్ పాడు వరకు పని చేసే రైల్వే కార్మికులు, ఉద్యోగుకు జరిగిన ఎన్నికల్లో ఇంజనీరింగ్ మెంబర్ గా అధిక మెజార్టీతో గెలవడం సంతోషకరమని . గెలుపుకు సహకరించిన ఓటర్లకు కర్రే బిక్షపతి ధన్యవాదాలు తెలిపారు. గెలుపొందిన కర్ర బిక్షపతికి గ్రామస్తులు తోటి ఉద్యోగస్తులు శుభాభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలను కలిసిన లీలా కృష్ణ



**(చింతూరు,నవభారత్,జూన్ 28)**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.ఎస్ షర్మిలను, వి.ఆర్.పురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండిమేలి.లీలా కృష్ణ నాగేంద్రప్రసాద్ ఆ పార్టీ రాష్ట్ర నాయకులు శతకం.బుల్లిబాబుతోపాటు కలిశారు. రాజమండ్రి నగరంలో కాంగ్రెస్ పార్టీ జిల్లాల, మండలాల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో వై.ఎస్ షర్మిల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలవరం ప్రాజక్ట్ నేపథ్యంలో వి.ఆర్.పురం మండలంలో నెలకొన్న పరిస్థితులను లీలా కృష్ణ, వినతి పత్రం రూపంలో షర్మిలకు వివరించారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం ద్వారా షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు ఎంపిక చేసిన ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య

### అందించడం జరుగుతుంది: గరిమా అగర్వాల్.



**నవభారత్ సిద్దిపేట జూన్ 28.**

శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక డ్రా కార్యక్రమంలో ఏసిఎల్బి గరిమా అగ్రవాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం ద్వారా షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు ఎంపిక చేసిన ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అందించడం జరుగుతుందని, ఇందుకొరకు విద్యార్థులను డ్రా పద్ధతిలో ఎంపిక చేసి ఎంపికైన విద్యార్థులకు సిద్దిపేట, గజ్వేల్, ప్రజ్ఞాపూర్ లలోని ఎంపిక చేసిన స్కూల్ లలో వసతితో కూడిన ఉచిత విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా కమిటీలో నిర్ణయించిన మేరకు కేటాయింపు జరుగుతుందని స్పష్టం చేశారు. 1 వ తరగతికి 225 మంది, 5 తరగతికి 132 మంది దరఖాస్తు చేసుకోగా 1వ తరగతికి 87 సీట్లను, 5వ తరగతిలో 89 సీట్లను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిఎస్డిఓ కవిత, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏఎస్డబ్ల్యూఓ హమీద్ఇతర అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేదలకు ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే: దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి



**నవభారత్ కొండమల్లేపల్లి జూన్ 28**

కొండ మల్లేపల్లి మండల పరిధిలోని ధోనియాల గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిర్వహించి కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు పేదలకు ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజలకు పూర్తిగా వివరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు పసునూరి యుగంధర్ రెడ్డి విప్పలపల్లి జితేందర్ యాదవ్ సురేష్ వెంకట్ రెడ్డి నీలం మల్లేష్ అంజయ్య,పెద్దిరాజు బోడ నరసింహ తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ లలో సీజనల్ వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలి

## -జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమ ముందస్తు కార్యాచరణ, ఎన్ఆర్ఈజీఎస్ పనుల వేగవంతం, -జిల్లా కలెక్టర్ కె. హైమావతి.

**నవభారత్ సిద్దిపేట జూన్ 28.**

శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి, గ్రామపంచాయతీ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాలకు ఇచ్చిన లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని, ఎన్ ఆర్ ఈ జీ ఎస్ ద్వారా గుర్తించిన వివిధ ప్రాంతాల్లో ఫిట్టింగ్, ప్లాంటింగ్ చేయాలన్నారు. ప్లాంటింగ్ చేయగానే టీజీఎఫ్ఎంఎస్ సైట్ లో అప్లోడ్ చెయ్యాలన్నారు. సంరక్షణ బాధ్యతలు తీసుకున్న ఏజెన్సీలు సకాలంలో ఫర్టిలైజర్, నీటిని అందిస్తే మొక్కలు ఏపుగా పెరిగే ఆస్కారం ఉందని, పెట్టిన ప్రతి మొక్క బ్రతకాలని, అధికారులు తరచూ పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. వేప, రావి, మర్రి, చింత, నేరేడు లాంటి మొక్కలు ఎక్కువ శాతం పెట్టాలని ప్రతి మండలం లో విఐపి ప్లాంటేషన్ కోసం ఏర్పాటు చేసిన ప్రాంతాలలో ఆయా మండల ప్రజాప్రతినిధుల సమక్షంలో కార్యక్రమం చెయ్యాలని తెలిపారు. ఉద్యానవన శాఖలో 1335 ఎకరాల టార్గెట్ కి గాను ఇప్పటి వరకు 428 రైతులు 748 ఎకరాల్లో పలు రకాల తోటల పెంపకం కి ఐడెంటిఫై చేసినట్లు మిగతా టార్గెట్ సైతం ఆగస్టు లోపు పూర్తి చేయాలని తెలిపారు. ఈత, మునగ తోటకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని మామిడి, జామ, సీతాఫలం, నారింజ, కొబ్బరి తోటలు పెట్టాలని ఇదివరకు తోటల పెంపక రైతులతో గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి తోటల పెంపకంపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ కూలీల శాతం పెంచాలని, నిర్మాణం చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, అంగన్వాడీ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు ఇంజనీరింగ్ అధికారులు తరచు పర్యవేక్షణ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అయినా పనులకు ఎస్టిమేట్ జనరేట్ చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. జిల్లా గ్రామపంచాయతీ శాఖ లో ముఖ్యంగా పన్ను వసూలు, మిషన్ భగీరథ తాగునీటి పైన దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. పన్ను వసూలు వేగవంతం చేయాలని ఆదేశించారూ. మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంకులు సకాలంలో తప్పనిసరిగా శుభ్రం చేయాలని ఎల్లప్పుడూ నీటి షాంపిల్స్ ని ల్యాబ్ కు పంపించాలని, నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని, అప్రమత్తంగా ఉండాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్త, డ్రైనేజీలు పొంగడం లాంటిది ఉన్నట్లయితే వెంటనే చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా శానిటేషన్ చేయాలని గ్రామపంచాయతీ అధికారులకు తెలిపారు. గ్రామపంచాయతీ ఎలక్షన్ లకు ముందస్తు ప్రిపరేషన్ లో ఉండాలన్నారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ- 2025 గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ దేవకీదేవి, పంచాయతీ రాజ్ ఈఈ లు శ్రీనివాస్ రెడ్డి, చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ తోనే పేదింటి కళ సహకారం

## -అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ
## -మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



**నావభరాత్ సిద్దిపేట నియోజకవర్గ ప్రతినిధి జూన్ 28**

కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టత్మాకంగా చేపట్టిన పేద వాడికి పక్క ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం లో భాగంగా ఈ రోజు చిన్నకోడూరు మండల పరిధిలోని కస్తూరిపల్లి, మల్లారం, మేడిపల్లి గ్రామాలలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల కు ముగ్గు పోసి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి మహామ్మద్ షాబోద్దీన్ కలిసి వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక లో ఎలాంటి పైరవిలకు తావులేకుండా నిజమైన లబ్ధిదారులకు పక్కగా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు అంతేకాకుండా పేదలకు ఇండ్లు నిర్మిస్తూ 6 గ్యారంటీ లలో ఒక్కొక్కటిగా అన్ని పక్కగా అమలవుతుంటే అందుకు గ్రామ స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వనీకి, సీఎం రేవంత్ రెడ్డి ప్రజలలో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక %ఎతీం% నాయకుల కండ్లు మండుతున్నాయి అన్నారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో కాంగ్రెస్ మరోసారి భారీ విజయం కాయంఅన్నారు లిఈ కార్యక్రమం లో మహిళా మండల అధ్యక్షురాలు సింగిరాల లక్ష్మి, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు,ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం, %ంఘ% సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్,కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి ,%ంఘ% సెల్ మండల మాజీ అధ్యక్షులు నముండ్ల వినోద్,యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు బత్తిని గణేష్ ఆయా గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు నక్కరాజు, దేవరాయ శేఖర్,మండల తిరుపతి రెడ్డి, మంద శ్రీకాంత్ మనోహర్, మోహన్,గుడ్ల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య పరిరక్షణ క్రమశిక్షణ గురించి వీక్లీ పెరేడ్

-ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి, ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించి వాహనాలు నడపాలి.,-ఆరోగ్య పరిరక్షణ చాలా ముఖ్యం ఆరోగ్యమే మహాభాగ్యం.,-ఆన్లైన్ గేమ్స్ బెట్టింగ్ జోలికి వెళ్ళవద్దు వెళ్లి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు, -వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి ఫిజికల్ ఫిట్నెస్., -విధినిర్వహణ ఎంత ముఖ్యమో, ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యం, -ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్.



**నవభారత్ సిద్దిపేట జూన్ 28.**

శనివారం సిద్దిపేట జిల్లా పెద్ద కోడూర్ గ్రామ శివారులో ఉన్న సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో జిల్లాలోని సివిల్, ఆర్మూడ్ రిజర్వ్ పోలీస్, సిబ్బందికి వీక్లీ పరేడ్ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం నిర్వహించడం జరిగింది. ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, స్క్వాడ్ డ్రిల్ ప్రదర్శనని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ.. వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాగా ఉపయోగపడుతుందని, సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విదులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుందని, ఫిట్నెస్ ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని, విధినిర్వహణ ఎంత ముఖ్యమో, ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యం అని, ఆన్లైన్ గేమ్స్ బెట్టింగ్ జోలికి వెళ్ళవద్దు వెళ్లి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకో వద్దన్నారు. మోటార్ సైకిల్ నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఇతర సమస్యలు ఏమన్నా ఉంటే పై ఆఫీసర్లకు చెప్పుకునే వీలుంటుందని, చెడు అలవాట్లకు లోనుకాకూడదు అన్నారు. పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని జిల్లాకు, తెలంగాణ పోలీస్ శాఖకి మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేయడం జరిగింది. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించరాదని హెచ్చరించారు. రెగ్యులర్ గా హెల్త్ చెక్ అప్స్ చేయించుకోవాలన్నారు. వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. సమయం దొరికినప్పుడు భార్యా పిల్లలతో ఉల్లాసంగా గడపాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు. సైబర్ నేరాలు సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ ఆడి జీవితాలు నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. సర్వీసుకుసంబంధించిన మరియు వ్యక్తిగతంగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రాజేష్, కార్తీక్, ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్, ప్రవీణ్ కుమార్, మరియు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు సిద్దిపేట డివిజన్ పోలీస్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో. విద్యార్థులు, యువత ముందుండాలి

**నర్సంపేట నవభారత్ జూన్ 29 కృష్ణ**



మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఏ, ఎస్.ఆర్.సేవా స్వచ్ఛంద సంస్థ బాధ్యుడు ఎర్రబోయిన రాజశేఖర్ ఆధ్వర్యంలో, ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏసిపి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,యువత విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సక్రమమైన మార్గంలో నడుస్తూ చదువుల్లో రాణిస్తూ, ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడే ఆలోచన చేయాలన్నారు. ఎక్కడైనా గంజాయి డ్రగ్స్ వాడుతున్నట్లు తెలిస్తే తక్షణమే 1908 కు కాల్ చేయాలన్నారు. లేదా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు తక్షణమే చర్యలు ఉంటాయని అన్నారు. అనంతరం డ్రగ్స్ నిర్మూలన పైప్రతిజ్ఞ చేయించారు. ఎం ఈ ఓ సారయ్య మాట్లాడుతూ, విద్యార్థులు యువత మత్తుప దార్థాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్,నిర్మూలన పట్ల నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకుఏ సి.పి. పున్నం రవీందర్ రెడ్డి బహుమతులు అందజేశారు. స్వయంకృషి స్వచ్ఛంద సంస్థలి బాధ్యులు బెజ్జంకి ప్రభాకర్, సంస్థ సభ్యులు రాముసేవక్,ఇన్చార్జ్ హెడ్మాస్టర్ ఎల్ రమేష్, బుచ్చి రాములు,ఉమామహేశ్వర్,బిక్షపతి, రమేష్ .పి.రమేష్,ఆబిధ, శైలజ,సుకన్య,గోపాల్ రావు, రాంబాబు, పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు బీఎస్పీ సిద్ధం

## -రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎనగందుల వెంకన్న



**నావభారత్ సిద్దిపేట నియోజకవర్గ ప్రనిది జూన్ 28**

బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ అధ్యక్షతన సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో శనివారం జరిగిన సిద్దిపేట నియోజకవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగందుల వెంకన్న జిల్లా ఇంచార్జ్ గజ్జల తిరుపతి జిల్లా అధ్యక్షుడు కటికల ఓం ప్రకాష్ హాజరై మాట్లాడుతూ బీఎస్పీ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమైందని ఈ సందర్భంగా వారు తెలిపారు. జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ సత్తా చాటుతుందని వారు తెలిపారు. కేంద్రంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నాయని స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలైనా పేదవాడు ఇంకా పేదవాడు గానే ఉన్నాడని వారు అన్నారు. సామాజిక న్యాయం కేవలం బిఎస్పీ పార్టీతోనే సాధ్యమని వారు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బిఎస్పీని ఆశీర్వదిస్తారని వారు అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వీర్ల మల్లేష్ ముదిరాజ్ జిల్లా కార్యదర్శి కొండనుల నరేష్ అసెంబ్లీ ఇన్చార్జి పంగ బాబు అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కొండపలకల సంపత్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బండారి శంకర్ అసెంబ్లీ కోశాధికారి కర్రె హరికిరణ్ నాగరాజు నంగునూరు మండల అధ్యక్షుడు ముంద్రాతి లింగం సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ స్వామి అజయ్ కిరణ్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు నియంత్రణకు కృషి చేయాలి

## -ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్ సంగీత సత్యనారాయణ



**వరంగల్ జిల్లా ప్రతినిధి నవభారత్ జూన్ 28**

ఉమ్మడి జిల్లా ల వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సంబంధిత ప్రభుత్వ విభాగాల తో సమన్వయం తో పని చేస్తూ సీజనల్ వ్యాధుల నియంత్రణకు కృషి చేయాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్ సంగీత సత్యనారాయణ సూచించారు. శనివారం హరిత కాకతీయ హనుమకొండ లో ఉమ్మడి వరంగల్ జిల్లాల కు చెందిన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారుల తో సీజనల్ వ్యాధులు, ఆరోగ్య కుటుంబ సంక్షేమ కార్యక్రమాల పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా జిల్లాల వారీగా నమోదవుతున్న మలేరియా, డెంగ్యూ, ఇతర వ్యాధుల వివరాలను సమీక్షించారు. వరంగల్ డి ఎం హెచ్ ఓ, సంబంధిత అధికారులు ప్రతిరోజు ఎంజీఎం ఆస్పత్రిలో నమోదవుతున్న మలేరియా, డెంగ్యూ పాజిటివ్ కేసుల వివరాలను ప్రతిరోజు ఆరు గంటల లోపు సంబంధిత జిల్లాల డిఎంహెచ్వో లకు అందించాలన్నారు . అలాగే జిల్లా లో గల అన్ని సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల తో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి అందు లో 9 సీజనల్ వ్యాధులు. ముఖ్యంగా చేతుల శుభ్రత, ఓ ఆర్ ఎస్ ద్రావణం తయారు చేసే విధానం, జ్వరాలు, డయేరియాలకు సంబంధించిన ప్రమాదకరమైన లక్షణముల గురించి అవగాహన కలిగించాలని,సామాజిక మాధ్యమాల లో ఈ కార్యక్రమాల గురించి ప్రచారం చేయాలన్నారు. మీడియా, వాట్సప్ గ్రూపుల ద్వారా వ్యాధులకు సంబంధించిన సమాచారాన్ని, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలన్నారు. సమస్యాత్మకంగా గుర్తించిన ప్రదేశాలు గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి మంగళవారం ఎంపిక చేసిన ఆరోగ్య కేంద్రాల లో నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా నిర్వహించాలని, ఆశలకు, ఏఎన్ఎం లకు తగిన సూచనలు చేయాలని, రెఫెరల్ చేసిన వారి గురించి ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు, ఫాలోఅప్ సేవలు అందించాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలో బాలికల లింగ నిష్పత్తి చాలా తక్కువగా ఉందని డిఎంహెచ్వోలు బాధ్యతగా తీసుకొని తగిన చర్యలు చేపట్టాలని , నిఘా పెంచాలని అలాగే లింగ వివక్షత పై అవగాహన కలిగించాలని ఆదేశించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా ఎవరికైతే ఎక్స్ రే పరీక్షలు అవసరం ఉన్నాయో వారికి ఆర్ బి ఎస్ కె వాహనం ద్వారా అందుబాటులో ఉన్న సెంటర్ల కు తీసుకెళ్లి పరీక్షలు నిర్వహించాలని, ముఖ్యంగా హైరిస్క్ గ్రూపులకు చెందిన వారికి అలాగే టీబీ గుర్తించినటువంటి వారి కుటుంబ సభ్యులకు పరీక్షలునిర్వహించాలన్నారు. ఏజెన్సీ ప్రాంత డిఎంహెచ్వోలు సికిల్ సెల్ అనేమియా కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని పుట్టబోయే సంతానానికి మళ్లీ రాకుండా ఉండేలా చూడాలని, మేనరిక వివాహాలకు దూరంగా ఉండేలా అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమం లో హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య, వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, ములుగు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, జనగామ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున్, మహబూబాబాద్ జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు.

# 29న మెగా జాబ్ మేళా

## -నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి,-60 కంపెనీలు 1000 ఉద్యోగాలు అవకాశాలు.., -మెదక్ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగుంతం కృష్ణ

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి(నవభారత్) జూన్ 28...**




హత్నూర మండల పరిధి లోని దౌల్తాబాద్ గ్రామ ంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగు ంతం కృష్ణ విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతా లలో ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలు రాక ఎంతోమంది నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగాల అవకాశాల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి గారి ఆధ్వర్యంలో ఈనెల 29న ఆదివారం సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ గార్డెన్ నర్సాపూర్ లో నిర్వహించే జాబ్ మేళా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నారు 60 కంపెనీలు 1000 కి పైగా ఉద్యోగాలు కల్పిస్తారని ఆవుల రాజిరెడ్డి గారు వివిధ కంపెనీలకు టైప్ అయి నిర్వహించినట్లు నర్సాపూర్ నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు జిల్లా ప్రధాన కార్యదర్శి వరిగుంతం కృష్ణ మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువతీ యువకులు నర్సాపూర్ నియోజకవర్గ ఏడు మండలాల నిరుద్యోగులకు మంచి సులభమైన అవకాశం అని ఆయన తెలిపారు అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ఈ జాబ్ మేళాను యూత్ కాంగ్రెస్ నాయకులు అదేవిధంగా ఎన్ఎస్ఐ నాయకులు దగ్గరుండి వివిధ కంపెనీల కౌంటర్ల దగ్గర దరఖాస్తుల కోసం ఏ ఇబ్బంది కలగకుండా యువతి యువకులకు సులభంగా అప్లికేషన్స్ ఫామ్స్ ను దగ్గరుండి నిర్వహించాలని ఆయన జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆయన పిలుపునిచ్చారు..

# ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే దారేది..?



**మెదక్ జిల్లా ప్రతినిధి అల్లాదుర్గం నవ భారత్ జూన్ 28:**

ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే దారేది అంటూ కార్యాలయాలకు వచ్చిపోయే ప్రజలు అడుగుతున్న ప్రశ్న ఇది. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల కేంద్రంలో అల్లాదుర్గం తాసిల్దార్ కార్యాలయం, పంచాయతీ రాజ్ శాఖ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం, అంగన్వాడి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం, పశు వైద్య కార్యాలయాలు ఒకే చోట ఉన్నాయి. ఈ కార్యాలయాలకు అవసర నిమిత్తం వచ్చే ప్రజలకు దారి తెలియక ఇబ్బందులకు గురవుతున్నామని అంటున్నారు. కొందరైతే, వారి వారి వాహనాలపై వచ్చేవారికి కార్యాలయాలకు వెళ్లి దారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు రేపుగా పెరగడంతో ప్రభుత్వ కార్యాలయాలకు దారేదని తెలియక చాలా ఇబ్బందులు పడుతున్నట్లు వారు వాపోయారు. ఒక కారు వస్తే కానీ ఇంకో కారు వెళ్లలేని పరిస్థితి దాపురించిందని వాపోతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి దారే సరిగ్గా లేకపోతే ప్రజా పాలన ఎలా కొనసాగుతుంది అంటూ ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. పట్టుమని పది కార్లు పట్టే స్థలం లేని కార్యాలయాలు అంతేకాక వీధిలైట్లు లేక రాత్రివేళ ప్రభుత్వ కార్యాలయాలు చిమ్మ చీకట్లోనే ఆ కార్యాలయాలకు రక్షణ ఏదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యమా. లేక పాలకుల అలసత్వమా తెలీదు కానీ వచ్చి పోయే దారి సరిగ్గా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నట్లు వారు వెల్లడించారు. ఇకనైనా సంబంధిత అధికారులు, ప్రజా పాలకులు, నాయకులు స్పందించి ఏర్పడ్డ ఇబ్బందులను తొలగించేందుకు కృషి చేయాలని వారు కోరుతున్నారు.

# ఆదివాసులపై ఫారెస్ట్ అధికారుల దాడి మానవహక్కుల ఉల్లంగనే

**-ఆదివాసుల వద్ద మందు పార్టీలు చేసుకుంటూ, వారి మహిళలపై అత్యాచారయత్నం చేయడమే ఫారెస్ట్ అధికారుల విధి నా**

**-గిరిజన మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి.**

**-బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్.**



**నవభారత్ కొత్తగూడెం జూన్ 28**

పినపాక నియోజకవర్గం బూర్గంపహాడ్ మండలం ఇరవెండి కోసగుంపు, ఆదివాసులపై ఫారెస్ట్ అధికారుల దాష్టికమైన దుశ్చర్య మానవ హక్కుల ఉల్లంఘన అని బీఎస్పీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు తడికల శివకుమార్ అన్నారు. అమాయక గిరిజన ఆదివాసులపై జరిగిన దాష్టికముపై సమాచారం తెలుసుకున్న బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు తమ నాయకులతో కలిసి శనివారం ఇరవెండి కొసగింపు గిరిజన గ్రామాన్ని సందర్శించారు. ఆదివాసులపై జూన్ 20వ తేదీన ఫారెస్ట్ అధికారులు జరిపిన దుశ్చర్యపై అక్కడి గిరిజన ప్రజానీకాన్ని అడిగి తెలుసుకున్నారు. అక్కడ జీవిస్తున్న గిరిజన మహిళలు బహుజన సమాజ్ పార్టీ నాయకులతో వారిపై జరిగిన దాడిని వివరిస్తూ కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ 1950 నుండి రాజ్యాంగంలో ఐదవ షెడ్యూల్ ప్రాంతంగా భారతదేశంలో కొంత భూభాగాన్ని ఆదివాసులకు కేటాయించారని తెలిపారు. ఈ భూభాగంలో ఆదివాసీలు ఏ రాష్ట్రం, ఏ ప్రాంతం నుండి అయినా వారికి అనుకూలమైన ప్రాంతానికి వెళ్లి జీవించే హక్కు రాజ్యాంగం ఆదివాసులకు కల్పించిందని సూచించారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో భూభాగమంతా గిరిజనులదే అని రాజ్యాంగం చెబుతుంటే వారి భూమిపై ఫారెస్ట్ అధికారులకు పెత్తనం ఎవరిచ్చారు అని సూటిగా ప్రశ్నించారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంగా పరిగణించబడే మధ్యప్రదేశ్, చత్తీస్గడ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మొదలగు రాష్ట్రాలలో ఎక్కడైనా జీవించే హక్కు రాజ్యాంగం ఆదివాసులకు కల్పించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజ్యాంగం వాళ్లకు కేటాయించిన భూములలో వాళ్లు బ్రతుకుతుంటే హక్కు లేని ఫారెస్ట్ శాఖ వారు వాళ్ళపై భౌతిక దాడికి పాల్పడి ఆదివాసి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ అత్యాచారం యత్నం చేయడం దుర్మార్గమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగంలో ఆర్టికల్ 21 గురించి వివరిస్తూ ప్రశ్నించారు. షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసులపై జులుం చేయుటకు ప్రభుత్వాలకు అధికారం ఎవరిచ్చారని, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదివాసులపై చేస్తున్న అఘాయిత్యాలు సరికావని హెచ్చరిస్తూ.. కచ్చితంగా బహుజన్ సమాజ్ పార్టీ నుంచి గిరిజనుల పట్ల నిలబడి పోరాటం చేస్తుందని అన్నారు. జరిగిన ఘటనపై గిరిజనులకు క్షమాపణలు చెప్పి దాడికి పాల్పడిన ఫారెస్ట్ అధికారులను శాఖపరమైన చర్యలు చేపట్టకపోగా అమాయక గిరిజనుల చేత అనుకూలమైన తీర్మానాలు వ్రాయించుకోవడంపై ఆయన మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో ఐటీడీఏ పీవో, అనంతరం గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాల మేరకు జరగవలసిన పాలనలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హక్కు ఎక్కడిది అని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆదివాసులపై జరిగిన దాడిని మానవహక్కుల ఉల్లంఘన క్రింద శాఖ పరమైన చర్యలు చేపట్టకపోతే త్వరలోనే గిరిజన ప్రజానీకాన్ని ఏకం చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తామని రాజ్యాంగబద్ధంగా ఆదివాసుల హక్కులపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఆర్డీవో లాంటి ఉన్నత స్థాయి అధికారులతో కాంగ్రెస్ పార్టీ కుమ్మక్కై ఆదివాసుల హక్కులకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఒకవేళ కలెక్టర్ స్థాయిలో న్యాయం జరగని పక్షంలో మానవహక్కుల కమిటీ దృష్టికి తీసుకెళ్లి కోర్టుని సైతం ఆశ్రయిస్తామని తెలిపారు. అటవీ ప్రాంతంలో బ్రతికే ఆదివాసులకు బీఎస్పీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎవరు భయపడరాదని అక్కడున్న ఆదివాసి మహిళలకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కోళ్లపూడి ప్రవీణ్ కుమార్, జిల్లా కోశాధికారి పీక మల్లికార్జున్ రావు, భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కుమ్మరి రాంబాబు, బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు గుగ్గులోత్ సరోజిని, పినపాక నియోజకవర్గ ఇన్చార్జి భూక్య ముత్యాలు, గౌతమ్, నీరజ్ పాల్గొన్నారు.

## శేషగిరిభవన్'లో ఏఐటీయూసీ, ఐఎన్టియుసి, సిఐటియు అనుబంధ సింగరేణి సంఘాలు

**-మరియు టిజిబికెఎస్ ఆధ్వర్యంలో 'ప్రెస్ మీట్'..**



**నవభారత్ కొత్తగూడెం జూన్ 28**

పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య..ఐఎన్ టీయూసీ త్యాగరాజన్.. సీఐటీయూ రాజిరెడ్డి..టీబీజీకేఎస్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ కేంద్ర ప్రభుత్వం కార్మిక విధానాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9న భారతదేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ ఆధ్వర్యంలో ఒక రోజు సమ్మె..కార్మిక సంక్షేమం కోసం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి బీజేపీ మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా అమల్లోకి తీసుకొచ్చింది ..కార్మిక సంఘం పెట్టుకునే హక్కు..సమ్మె చేసే హక్కు లేని పరిస్థితి రాబోతున్నది,బార్గేయినింగ్ చేసే అవకాశం ఉండదు..దీనికి వ్యతిరేకంగా ఒక రోజు టోకెన్ సమ్మె..సీఐటీయూ ఎస్ ఇ సి యు రాష్ట్ర అధ్యక్షుడు రాజిరెడ్డి..నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి పోరాటం..పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా.కార్మిక వర్గం వ్యతిరేకంగా.హెచ్చరిక సమ్మె మాత్రమే..అవసరమైతే దీర్ఘకాలిక పోరాటం చేస్తాంకార్మిక వర్గ చైతన్యం కోసం సమ్మె..జీతాల కోసం కాదు బతుకుల కోసం చేస్తున్న సమ్మె..కార్మిక వర్గం.. అన్ని కార్మిక సంఘాలు ఏకతాటిపైకి అన్ని వర్గాల ప్రజలు కార్మిక,రైతు రాజకీయ పార్టీలు 50 కోట్ల మంది సమ్మె లో పీఎఫ్ 50 శాతం ఓట్లు సాధించిన వారికి మాత్రమే గుర్తింపు సంఘం ప్రాధాన్యత..

## డాక్టర్ దొడ్డ మోహన్ రావు మరణించగా ఘన నివాళులర్పిస్తూ సంతాప

**-చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ దొడ్డ మోహన్ రావు ఇటీవల మరణించగా ఘన నివాళులర్పిస్తూ సంతాప సభను ఏర్పాటు చేయడం జరిగింది..**

**చెన్నారావుపేట నవభారత్ జూన్ 29 కృష్ణ**




ఈ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి మోహన్ రావు నర్సంపేట నియోజకవర్గానికి చేసిన సేవలను గుర్తు చేయడం జరిగింది. బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ బీసీ పవర్ అధికార ప్రతినిధి మచ్చిక రాజు గౌడ్, బాల్నే జగన్ నివాళులర్పించి మాట్లాడుతూ.. మాదన్నపేట గ్రామాన్ని దత్తత తీసుకొని గ్రామ అభివృద్ధికి కోటి రూపాయలు సహకారం అందించి సిసి రోడ్లను నిర్మించడం జరిగింది, అలాగే మాదన్నపేట కట్టపై రామలింగేశ్వర స్వామి ఆలయం నిర్మించడం జరిగింది, లింగగిరి లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ పథకాన్ని లింగగిరి చెరువులో సొంత డబ్బులతో చెరువును అభివృద్ధి చేయడం జరిగింది. కరోనా కష్టకాలంలో కరోనాతో మరణించిన కుటుంబాలకు ఒక కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది, పేదల కల నెరవేర్చడం కోసం డబుల్ బెడ్ రూమ్ ల కోసం 20 ఎకరాల భూమిని కొని ఇవ్వడం జరిగింది అట్టి భూమిలో మెడికల్ కాలేజీని నిర్మించడం జరిగింది, అలాగే నర్సంపేటలో గర్ల్స్ హై స్కూల్ కు వారి తరుపున సహాయ సహకారాలు అందించడం జరిగింది గర్ల్స్ హై స్కూల్ పిల్లల ఆట స్థలం కోసం వారి యొక్క సంత ఇంటి స్థలాన్ని గత ప్రభుత్వంలో దానం ఇవ్వడం జరిగింది, అలా నర్సంపేటకు ఎన్నో సేవలు చేసిన దొడ్డ మోహన్ రావు అకాల మరణంతో నర్సంపేట నియోజకవర్గం అన్యాయమని.. ఆ మహనీయుని ఆశయ సాధన కోసం ఆయన కొనసాగించిన సేవలను వారి కుటుంబ సభ్యులు కొనసాగించాలని ఆయన అకాంక్ష ఆయన లక్ష్యాన్ని తప్పుదోవ పట్టించకుండా సమాజ మేలు కోసం ఆయన యొక్క ఆశయ సాధన సమితి ముందుకు పోవాలని అన్నారు.. ముఖ్యంగా పేదలకు గూడు అనే కోణంతో 20 ఎకరాలు కొనిచ్చిన మోహన్ రావు ఆకాంక్ష నెరవేరాలంటే మెడికల్ కళాశాల స్థలాన్ని మినహాయించి మిగిలిన భూమిని లో స్థలం లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తే బాగుంటుందని అన్నారు.. అట్టి కాంప్లెక్స్ కు దొడ్డ మోహన్ రావు పేరు పెట్టి పేదలకు అన్ని సౌకర్యాలతో ఇల్లులు కట్టిస్తే ఆయన యొక్క ఆకాంక్ష నెరవేరుతుందని అన్నారు, బీసీ సంఘం ప్రజా సంఘాల తరఫున మాదన్నపేట కట్ట అభివృద్ధి చేసి మినీ ట్యాంక్ కు నిధులు మంజూరు చేసి.. ఆ కట్టపై మహనీయుల విగ్రహాలతో పాటు మోహన్ రావు యొక్క విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు

## జిసిసి హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**-: సిఐటియు జిల్లా ప్రధాన కార్యాదర్శి పల్లపు.వెంకట్**



**(చింతూరు,నవభారత్,జూన్ 28)**

గిరిజన కార్పొరేషన్ (జిసిసి)లో హమాలీలుగా పనిచేస్తున్న కార్మికుల కోసం ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సిఐటియు రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యాదర్శి పల్లపు.వెంకట్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ఎర్రంపేట గ్రామంలో, జులై 9 న జరుగనున్న దేశవ్యాప్త సమ్మెను పురస్కరించుకొని, కార్మికులతో కలిసి గోడ పత్రికను వెంకట్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మిక చట్టాల పరిరక్షణ కోసం 9 న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికుల లోకం కథం తొక్కాలని ఆయన పిలుపు నిచ్చారు. కేంద్రంలో 3 వ సారి అధికారంలోకి వచ్చిన ఎన్.డి.ఎ నేతృత్వంలోని నరేంద్ర మోదీ సర్కార్, ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేట్ పరం చేయాలని చూస్తుందని ఆయన ఆరోపించారు. ఇందులో భాగమే కేంద్రం తీసుకొని వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటి కారణను ఆపి, స్టీల్ ప్లాంట్ కాంటాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను ఆదుకోవాలన్నారు. కార్మికుల ఎనిమిది గంటల పని దినాన్ని, రాష్ట్రంలోని కూటమి క్యాబినేట్ 12 గంటలకు పెంచాలని ఆమోదించడం దుర్మార్గమన్నారు. ఈ చర్య బడా పారిశ్రామిక వేత్తల మెప్పుకోసమేనన్నారు. కేంద్ర,రాష్ట్ర పాలక ప్రభుత్వాలకు కార్మిక వర్గాల పట్ల చిత్తశుద్ధి ఉంటే, కార్మిక చట్టాలకు భద్రత కల్పించి, కార్మికుల్ని ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యాదర్శి పొడియం.లక్ష్మణ్, జిసిసి హమాలీ కార్మికులు స్వామి, చంద్రయ్య, దూలయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రమాద బీమా పథకం దేశానికి ఆదర్శం

**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు**

**-సింగరేణి ఉద్యోగి కుటుంబానికి రూ.1.2 కోట్ల ప్రమాద బీమా చెక్కును అందజేసిన ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు**



**నవభారత్ కొత్తగూడెం జూన్ 28**

రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణిలో అమలు జరుపుతున్న ఉచిత ప్రమాద బీమా పథకం కింద ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన ఒక కార్మికుని కుటుంబానికి రూ. 1.20 కోట్ల బీమా సొమ్ము చెక్కును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అందజేశారు. శనివారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ చెక్కును మృతి చెందిన రామగుండం- 1 ఏరియాకు చెందిన సపోర్టు మెన్ శ్రీ పెంద్రి రంజిత్ కుమార్ భార్య శ్రీమతి లతకు అందజేశారు. సింగరేణి కార్మికుడు శ్రీ పెంద్రి రంజిత్ కుమార్కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో శాలరీ ఖాతా ఉంది. ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి నామినీగా ఉన్న భార్య శ్రీమతి లతకు రూ.1.2 కోట్ల ప్రమాద బీమా కింద చెల్లించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో అమలు జరుపుతున్న రూ.1.2 కోట్ల ప్రమాద బీమా పథకం ప్రభుత్వ రంగ సంస్థలకే గాక అన్ని రాష్ట్రాలకు ఆదర్శప్రాయ మైందన్నారు. అనుకోని ప్రమాదంలో కార్మికుడు మృతి చెందినట్లయితే అతని కుటుంబం వీధిన పడకుండా ఆర్థిక భరోసా కల్పించడం కోసం ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్, రెడ్కో వైస్ ఛైర్మన్, ఎండీ శ్రీమతి వినీలా, ఎస్ బీ ఐ డీజీఎం శ్రీమతి నీలాక్షి సింగ్, రీజనల్ మేనేజర్ శ్రీ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ శ్రీ ఎస్ డి ఎం సుభాని తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సి.ఎం.ఓ.ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన మాదిగ జే.ఏ. సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ

**:: మోదుగు జోగారావు**

**నవభారత్ కొత్తగూడెం జూన్ 28**




శనివారం రోజున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని, మెయిన్ హాస్పిటల్ లో సింగరేణి హాస్పిటల్ సి.ఎం.ఓ. చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. కిరణ్ రాజ్ కుమార్ ను మర్యాద పూర్వంగా కలిసి పూల బొకే, శాలువాతో ఘనంగా సన్మానించిన మాదిగ జే.ఏ. సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు.నల్లబంగారంవెలుగుసూర్యులు,తెలంగాణ రాష్ట్రాన్ని వెలుగులతో విరజిల్లింపజేస్తున్న సింగరేణి కార్మికులకు సేవలు చేస్తున్న, సింగరేణి హాస్పిటల్ యాజమాన్యంకు,సింగరేణి హాస్పిటల్ సిబ్బందికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపినారు.

## వారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులను ఓదార్చిన

**- మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**

**నల్లబెల్లి నవభారత్ జూన్ 29 కృష్ణ**



నల్లబెల్లి మండలం ముదుచెక్కలపల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,మాజీ శాసనసభ్యులు కంభంపాటి లక్ష్మారెడ్డి సోదరుడు కంభంపాటి సుధాకర్ రెడ్డి ఆనారోగ్యంతో మృతిచెందగా వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించిన,కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ,ఎంపిటిసి,మాజీ సర్పంచ్,మండల యూత్ నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు పార్టీ,నాయకులు పాల్గొన్నారు.

## "నిరుపేద మృతురాలి కుటంబానికి బియ్యం అందజేసిన కాంగ్రెస్ నాయకులు"

**-:50 కిలోల బియ్యం అందజేత**

**-:కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**




**నావభారత్ సిద్దిపేట నియోజకవర్గ ప్రతినిధి జూన్ 28**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన నిరుపేద మహిళ కల్లూరి గాలవ్వ మృతి చెందగా గ్రామ కాంగ్రెస్ నాయకులు,చలికానియాదగిరి, రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి అనంతరం 50కిలోల బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి దైర్యం చెప్పి అన్నిరకాలుగా ప్రభుత్వం తరపున ఆదుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో చలికాని.యాదగిరి యాదవ్ తో పాటు అన రాజు. నాగరాజు, గౌరబోయిన.సంపత్, నాగరాజు,శంకరయ్య,శ్రీకాంత్, కిషన్ పాల్గొన్నారు.

## కరెంట్ సబ్ స్టేషన్ పరిధిలో భారీ వృక్షం చేటు కొమ్మ తెగి కరెంట్ తీగలు మీద పడి మంటలు వచ్చిన విషయం తెలిసినదే

**నర్సంపేట నవభారత్ జూన్ 29 కృష్ణ**



భారీ వృక్షాన్ని తొలగించాలని లేనియెడల మరల ప్రమాదం జరుగుతుందని కరెంట్ డి ఈ కి ఏ ఈ కి సమాచారం ఇవ్వగా వారు బదిలీస్తూ వారం రోజులలో తొలగిస్తాం అని తెలియజేయగా.స్థానిక మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం వర్షాకాలం కావడంతో భారీ వృక్షం కారణంగా ప్రజలు ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని.అట్టి చెట్టును కట్ చేసే వారిని తీసుకువచ్చి దగ్గరుండి కరెంటు అధికారుల తో మాట్లాడి ఎల్ సి తీసుకొని ఆ వృక్షాన్ని తొలగించడం జరిగినది.

## గచ్చిబౌలి ఫ్లైఓవర్‌కు పీజేఆర్ పేరు నామకరణం పెట్టడం అభినందనీయం..

**-కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**

**కూకట్ పల్లి నవ భారత్ జూన్ 29**




హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేస్తూనే పేదల నాయకునిగా పేరు పొందిన నాయకుడు సీఎల్పీ మాజీ నేత పి జనార్దన్ రెడ్డి పేరును కొండాపూర్ గచ్చి బౌలి ఫ్లైఓవర్ కు నామ కరణం చేయడం అభినం దనీయమని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. పీజేఆర్ పేరున ఫ్లైఓవర్ ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ పేదల నాయకునిగా ఒకప్పటి ఖైరతాబాద్ నియోజకవర్గంకు ప్రాతినిధ్యం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సమస్యలపై గళం విప్పిన నేత పీజేఆర్ అని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. అలాగే నా రాజకీయ గురువు, ఒకప్పటి ఖైరతాబాద్ నియోజకవర్గంకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర నేతగా పిజెఆర్ ఎదిగారని కొనియాడారు.ఆయన సేవలకు గుర్తింపుగా గచ్చిబౌలిలోని ఓ ఆర్ ఆర్ ఫ్లైఓవర్‌కు "పీ.జె.ఆర్ ఫ్లైఓవర్"గా నామకరణం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి, కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి రాష్ట్ర ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇలాగే మున్ముందు మరిన్ని గుర్తింపులు అందించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం అని స్పష్టం చేశారు. పీ.జె.ఆర్ మన మధ్య లేకపోయినా, ఆయన త్యాగాలు, సేవలు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా వెలుగుతూనే ఉంటాయని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు.

# మతోన్మాద కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం

### ప్రజా సమస్యలపై పోరాటాల ద్వారా ప్రజలను ఐక్యం చేయాలి-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్

**నవభారత్ కొత్తగూడెం జూన్ 28**

మతోన్మాద కార్పొరేట్ రాజకీయ విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్ పిలుపునిచ్చారు.స్థానిక మంచి కంటి భవన్లో కొత్తగూడెం పట్టణ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు రెండు రోజులపాటు జరుగుతున్న సందర్భంగా మొదటి రోజు క్లాసులు ప్రారంభిస్తూ ఏజే రమేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాల ద్వారా ప్రజలను ఐక్యం చేయాలని మతం పేరుతో జరిగే విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాల్లోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం ప్రజల దైనందిన సమస్యలు వెలుగులోకి రాకుండా ప్రజలు వాటిపై ప్రశ్నించకుండా మతం పేరుతో ప్రజలను విభజించు పాలించు అని బ్రిటిష్ విధానాన్ని అమలు చేస్తుందని విమర్శించారు. దేశ సంపదను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతూ పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. ప్రస్తుత రాజకీయాలు వ్యాపారం అయిపోయిన సందర్భంలో కుల మత రాజకీయాలు ముందుకు వస్తున్న నేపథ్యంలో స్వచ్ఛమైన రాజకీయాలు పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలని రాజకీయాలలో విలువలు బతికే ఉన్నాయని నమ్మకం ప్రజలకు కల్పించాలని రాజకీయాలలో విలువలకు నిలువటద్దంగా కమ్యూనిస్టు పార్టీలు ఉన్నాయి అనే విశ్వాసానికి రేకెత్తించాలని తెలియజేశారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడటం అంటే ప్రజలు మతం వైపు వెళుతున్న పరిస్థితులపై వారి సమస్యలపై పోరాటం ద్వారా మత ఉన్మాద విధానాలను ఎండగట్టొచ్చని చెప్పారు. వర్గ పోరాటాలకు ఆటంకంగా ఉన్న మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా శ్రామిక వర్గాన్ని ఐక్యం చేయాల్సిన బాధ్యత వారిలో మతోన్మాదానికి వ్యతిరేకంగా సైద్ధాంతిక అవగాహనను పెంపొందించాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందని గుర్తు చేశారు. మత రాజకీయాలపై ప్రజలను విభజించాలని చూస్తున్న వారికి ప్రజా సమస్యలను తీసుకొని పోరాటాల ద్వారా సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ క్లాసులకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ ప్రిన్సిపల్ గా వ్యవహరించారు. మొదటిరోజు మతం మతోన్మాదం మరియు సిపిఎం విశిష్టత క్లాసులను టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ బోధించారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు సందకూరి లక్ష్మి నందిపాటి రమేష్ నాయకులు జునుమాల నగేష్ ఆవుల శ్రీరాములు ఆలేటి శ్రీను అన్నవరపు ఇందిరా పప్పుల ప్రమోద్ వాణి గడల నరసింహారావు పద్మ రజిత బాలకృష్ణ రాములు రఘు రమ నాగదుర్గ సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో హుండీ ఆదాయ లెక్కింపు

### 80 రోజుల్లో రూ.8.39 లక్షల ఆదాయం



**గీసుకొండ నవభారత్ జూన్ 29 కృష్ణ**

వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని కొమ్మాల గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో తేదీ 28-06-2025 శనివారం నాడు హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హుండీల ద్వారా రూ.2,44,200, అలాగే వివిధ రకాల అర్జిత సేవల ద్వారా రూ.5,95,025 ఆదాయం లభించినట్లు దేవస్థానం అధికారులుతెలిపారు. మొత్తం రూ.8,39,225 ఆదాయం 09-04-2025 నుండి 27-06-2025 వరకు గల 80 రోజుల కాలంలో వచ్చినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకుడు డి. అనిల్ కుమార్,పోలీస్ సిబ్బంది,దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు, అర్చకులు కాండూరి రామాచార్యులు,విష్ణు పనింద్ర, సిబ్బంది,భక్తులు, శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. ఈ వివరాలను అద్దంకి నాగేశ్వరరావు,దేవస్థానం కార్యనిర్వాహణాధికారి తెలియజేశారు.

## కాకతీయ యూనివర్సిటీ ఆంగ్ల విభాగంలో

### పీహెచ్డి సూపర్వైజర్ గా ప్రొఫెసర్ మల్లం నవీన్ ఎంపిక

**నర్సంపేట నవభారత్ జూన్ 29 కృష్ణ**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ ప్రిన్సిపాల్ప్రొఫెసర్ మల్లం నవీన్ కి కాకతీయ యూనివర్సిటీ ఆంగ్ల విభాగం లో పీహెచ్డీ గైడ్ షిప్ ను అందించింది. వీరు ప్రస్తుతం కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి (ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్) సభ్యులుగా కొనసాగుతున్నారు.కాకతీయ యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ కే.ప్రతాప రెడ్డి, రిజిస్ట్రార్,ఆర్ట్స్ డీన్ వీరిని ఈ సందర్భంగా..అభినందించారు.తెలంగాణప్రభుత్వం నుండి స్టేట్ లెవెల్ బెస్ట్ టీచర్ అవార్డును, ఏల్టాయి నుండి నేషనల్ లెవెల్ బెస్ట్ టీచర్ అప్రిసియేషన్ అందుకుని,వివిధ నేషనల్ మరియు ఇంటర్నేషనల్ సెమినార్లలో దాదాపు 59 పరిశోధన పత్రాలను, వివిధ జర్నల్,పుస్తకాలలో దాదాపు 30 వ్యాసాలను ఇప్పటివరకు వీరు సమర్పించారు.ఈ సందర్భంగా జరిపిన సమావేశంలో కళాశాల అధ్యాపకులు,సిబ్బంది, విద్యార్థులు,వివిధ కళాశాలల నుంచి అధ్యాపకులు ప్రొఫెసర్ మల్లం నవీన్ ని ఘనంగా సన్మానించారు.ఇందులో భాగంగా పరిశోధనలు చేసే విద్యార్థులకుమెంటారుగా ,సూపర్వైజర్ గా తన యొక్క విద్యార్థులు పరిశోధన గ్రంథం సమర్పించడంలో తగు సలహాలు సూచనలు ఇస్తూ పరిశోధక విద్యార్థుల యొక్క అత్యున్నత డిగ్రీ( పీహెచ్డీ పట్టా) పొందడంలో పారదర్శకంగా, నిజాయితీగా నాణ్యమైన పరిశోధనలు రావడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ గొప్ప అవకాశం కల్పించిన కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కే. ప్రతాప రెడ్డికి, రిజిస్టర్, ఆర్ట్స్ డీన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలుతెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కి ఉన్నత గౌరవం దక్కడంతో కళాశాల యొక్క కీర్తి మరో మైలురాయి దాటినట్టు అధ్యాపక మిత్రులు సిబ్బంది, విద్యార్థులు సంతోషాన్ని ప్రకటించారు.

## స్వామినాథన్ సిఫారసులను తక్షణమే అమలు చేయాలి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్

### వ్యవసాయ రంగం మోడీ ప్రభుత్వ విధానాలతో దెబ్బతింటోంది

**గీసుకొండ నవభారత్ జూన్ 29 కృష్ణ**



తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గీసుకొండ మండలం అనంతరం గ్రామంలో "రైతన్న మేలుకో - వ్యవసాయం గురించి" అనే షార్ట్ ఫిల్మ్ ప్రదర్శన శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోయపాటి నరసింహారావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా సంఘ రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కేంద్రంలోని మోడీ ప్రభుత్వ వ్యవసాయ విధానాల వలన దేశవ్యాప్తంగా రైతులు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. పంటలకు గిట్టుబాటు ధరల లేవనెత్తడం, మార్కెట్లో ధరలు పడిపోవడం, పత్తిని సరైన సమయంలో కొనుగోలు చేయకపోవడం తదితర అంశాల వల్ల రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు. ఇది చివరికి ఆత్మహత్యలకు దారి తీస్తోంది" అన్నారు. "రైతు సంక్షేమానికి మార్గదర్శకంగా ఉన్న స్వామినాథన్ కమిషన్ సిఫారసులను ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదు. ఈ సిఫారసుల ప్రకారం రైతు పెట్టుబడి, కుటుంబ శ్రమను పరిగణనలోకి తీసుకొని మద్దతు ధరలు నిర్ణయించాల్సిన అవసరం ఉంది. కానీ వాస్తవంలో ఆ దిశగా ఎలాంటి చర్యలు కనిపించడం లేదు. " అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి కొనుగోలులో సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) వ్యవహారంలో అక్రమాలు జరుగుతున్నాయని, కౌలురైతులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. కనీస మద్దతు ధరతో పాటు కేంద్రం పంటలను ప్రత్యక్షంగా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అనంతరం గ్రామ రైతు సంఘం కమిటీని ఏర్పాటు చేశారు. నూతన కమిటీ వివరాలు:అధ్యక్షుడు: బోయపాటి నరసింహారావుప్రధాన కార్యదర్శి: గద్దె రామారావుసభ్యులు: సయింపు వెంకటేశ్వరరావు, దండ ఆదినారాయణ, గద్దె నాగేశ్వరరావు, శ్రీనివాస్, రవీందర్, నాగేష్ ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, రైతులు పాల్గొని సభను విజయవంతం చేశారు.

## డఫ్ఫోడిల్స్ హై స్కూల్లో ఫాదర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించిన ప్రిన్సిపల్ జుబేధ ఖాన్

### ముఖ్య అతిగా పాల్గొన్న చైర్మన్ చింతల నరేందర్



**నర్సంపేట నవభారత్ జూన్ 29 కృష్ణ**

డఫ్ఫోడిల్స్ హై స్కూల్లో ఫాదర్స్ డే సందర్భంగా ఓ ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించ్బడింది. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ జుబేధ ఖాన్ నాయకత్వం వహించగా, స్కూల్ చైర్మన్ చింతల నరేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాన్నల గౌరవార్థం పలు వినోదాత్మక గేమ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమం ద్వారా పిల్లల జీవితాల్లో తండ్రుల పాత్ర ఎంత ముఖ్యమో తెలియజేసే ప్రయత్నం చేశారు. తండ్రుల కృషికి గౌరవంగా రూపొందించిన ఈ వేడుక ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. వేడుకల అనంతరం పోటీలలో పాల్గొన్న నాన్న లకు శాలువ తో సత్కారం చేసి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ

### కార్యక్రమం లో మోకుదెబ్బ నాయకులు



**నర్సంపేట నవభారత్ జూన్ 29 కృష్ణ**

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలప్రవేశ పెట్టిన కాటమయ్య రక్షణ కిట్లను ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి శనివారం ప్రారంభించడంజరిగింది..జిల్లా బీసీ, ఆబ్కారీ శాఖల ఆధ్వర్యంలో డివిజన్ లోని ఆరు మండలాలకుచెందిన 214 మంది గీత కార్మికులకు కిట్లు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌడ జనహక్కుల పోరాటం సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం వీరన్న గౌడ్,డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్, పొగాకు రమేష్ గౌడ్,పోగాకు సాయితేజ గౌడ్,జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కందాల శంకరయ్య గౌడ్,ఆబకారి సీఐ నరేష్ రెడ్డి, ఎస్ఐ. శ్రావణి భూపతి మల్లంపల్లి గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జులై 9న సార్వత్రిక సమ్మె, నిరసన ప్రదర్శనలు జయప్రదం చేయండి.

### బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు.



**ములుగు జిల్లా ప్రతినిధి/జూన్ 28:**

కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ జూలై 9న సార్వత్రిక సమ్మె నిరసన ప్రదర్శనలు జయప్రదం చేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు.శనివారం ములుగుజిల్లాకేంద్రంలో జరిగిన జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ద్వితీయ మహాసభ ఇంజం కొమురయ్య అధ్యక్షతన జరగగా, ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కుల్ని కాలరాసి,నాలుగు లేబర్ కోడ్ల్ తెచ్చికార్మికవర్గానికి తీరనిద్రోహంచేస్తున్నారన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలుచేసి రైతాంగసమస్యలుపరిష్కరించాలన్నారు. సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని చేయాలని, పేదలకు సాగు భూములు ఇండ్ల స్థలాలు ఇచ్చి, పక్కా గృహాలు నిర్మించాలని, 200 రోజులు ఉపాధి పనులు కలిగించి,రోజుకు700కూలీఇవ్వాలని55సంవత్సరాలు నిండిన కూలీలకు, నెలకు 6 వేలుపెన్షన్ ఇవ్వాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇచ్చి, బియ్యంతో సహా 14రకాలనిత్యావసరసరుకులుఇవ్వాలన్నారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూరించేందుకు, సార్వత్రిక సమ్మె నిరసన ప్రదర్శనలలోప్రజలందరు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ ,రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండి అమ్జద్ పాషాతదితరులు ప్రసంగించారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగాపంగయుగంధర్,ఉపాధ్యక్షులుగాఇంజం కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా జక్కుల ఐలయ్య, సహాయ కార్యదర్శిగా జంపాల శ్రీనివాస్ , మట్టెవాడ శ్రీనివాస్, కోశాధికారిగా మాతంగి శ్యామ్ సుందర్ ఎన్నికైనారు.

## టీఎన్జీవోస్ నూతన కమిటి ఎన్నిక.రాజు.



**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ జూన్ 28:**

ములుగు జిల్లా టీఎన్జీవోస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం ఏటూరునాగారం ఐటిఐ కళాశాల నందు ఏటూరునాగారం టీఎన్జీవోస్ యూనిట్ కార్యవర్గ సమావేశం ములుగు జిల్లా అధ్యక్షులు పొల్లు రాజు కార్యదర్శి, మేడి చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది సమావేశంలో ఏటూరునాగారం యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందిఅధ్యక్షులు గా అశోక్, కార్యదర్శిగా వావిలాల మూవీన్ కుమార్ ఎన్నుకున్నట్లు ములుగు జిల్లా ప్రెసిడెంట్ రాజు తెలిపారు. తెలియజేయడం ఇటి కార్యక్రమంలో ఐటిడిఏ సిబ్బంది,ఇరిగేషన్ సిబ్బంది, ఐటిఐ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువు శిఖం భూములనుతనిఖీ చేసిన తహసీల్దార్ జగదీశ్వర్



**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ జూన్28:**

ఏటూరునాగారం మండలంలోని ఆకులవారి ఘనపూర్ ఎర్ర కుంటచెరువు శిఖం భూములను శనివారం ఏటూరునాగారం తహసీల్దార్ జి.జగదీశ్వర్ సిబ్బంది తో కల్సి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జగదీశ్ మాట్లాడుతూ చెరువు శిఖం భూములను కబ్జా చేయాలని చూస్తే,శాఖ పరమైన కఠిన చర్యలను తీసుకుంటామని,ఎర్రకుంట చెరువు శిఖం భూములను కబ్జా చేయాలని చూసిన వ్యక్తుల వివరాలు తెలుసుకొని కేసులు నమోదు చేయడంతో పాటు,భూమి చదును కొరకు వాడిన వాహనాలను కూడా సీజ్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో గిర్ధవార్ కిరణ్ కుమార్, ఇరిగేషన్ ఏఇ రాజు పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీతో దేశంలో అరాచక పాలన -ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, నవభారత్, జూన్ 28**




భారతదేశంలో ఇందిరాగాంధీ హయాంలో ఎమర్జెన్సీ పాలన విధించడంతో దేశం అల్లకల్లోలంగా మారిందని, నేటికీ 50 ఏళ్ళు గడిచాయని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ అర్బన్ జిల్లా ఇన్చార్జ్ అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ 50 సంవత్సరాలు ౦ ప్రజాస్వామ్య విలువలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం బాచుపల్లి లోని ఎస్వీఎం గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గోషామహల్ మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొల్లు మాధవి హాజరయ్యారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్యానికి ఎదురైన సవాళ్లను గుర్తు చేశారు. "ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక గాఢమైన అధ్యాయమని, ఆ కాలం మనకు తెలిపిన ప్రధాన బోధ %-% రాజ్యాంగాన్ని, మౌలిక హక్కులను కాపాడే బాధ్యత ప్రతి పౌరునిపైన ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలపై గౌరవం ఉండాలని, కాలానికి అనుగుణంగా పటిష్టంగా ఉండాలంటే ప్రజలలో చైతన్యం అవసరం అని, ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ పరిరక్షణ ఎమర్జెన్సీ కాలంలో దేశం ఎదుర్కొన్న తీవ్ర పరిణామాలను, ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిగిన దాడిని, స్వేచ్ఛలపై విధించిన ఆంక్షలను సవివరంగా వివరిస్తూ ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్యంపై జరిగిన మూకుమ్మడి దాడి అని, యువత ఈ చరిత్రను తెలుసుకొని ప్రజాస్వామ్య పరిరక్షణలో తమ పాత్రను సమర్థవంతంగా పోషించాలన్నారు. అదేవిధంగా "రాజ్యాంగాన్ని తుంచి లక్షలాది మంది నిర్దోషులను జైళ్లకు నెట్టిన దుర్మార్గ పాలనను భవిష్యత్ తరాల కోసం గుర్తు చేసుకోవాలని,"మీడియాపై ఆంక్షలు, ప్రతిపక్షాలపై అక్రమ అరెస్టులు, ప్రజల హక్కుల కాలరాసే చర్యలు జరిగాయని, అలాంటి చీకటి రోజులు మళ్లీ రాకూడదనే హెచ్చరికే ఈ సభ ఉద్దేశం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు శిల్పారెడ్డి, మేడ్చల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శులు విగ్నేష్ చారి, వర్ధన్ రెడ్డి, కూకట్పల్లి ఇంచార్జ్ మాధవరం కాంతారావు, శివరాత్రి దామోదర్, నందనం దివాకర్ తదితర రాష్ట్ర, జిల్లా నాయకులు, స్థానిక బిజెపి అధ్యక్షులు ప్రసాదరాజు, నరేంద్ర చౌదరి, బిక్షపతి యాదవ్ పదాధికారులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి ఆదర్శంగా ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగం అభివృద్ధి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**ఎరువుల, విత్తనాల కొరత రాకుండా పటిష్ట చర్యలు**
**ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటల సాగును ప్రోత్సహించాలి**
**ప్రతి ఏఈఓ. పరిధిలో నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు**
**ఎరువుల వాడకం తగ్గేలా రైతులకు అవగాహన కల్పించాలి**
**వ్యవసాయ, హార్టికల్చర్ శాఖల పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**నవభారత్, ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో జూన్ 28**

రాష్ట్రానికి ఆదర్శంగా ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగం అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం వ్యవసాయ, ఉద్యానవన శాఖల పని తీరుపై అధికారులతో సమీక్షించారు. వ్యవసాయ సాగు, ఎరువులు, విత్తనాల లభ్యత, రైతు భరోసా, రైతు భీమా, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ మండలాల వారీగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఆధునిక సాగు పద్ధతులు పాటించడం, పంటల మార్పిడి విధానం అమలు వంటి కార్యక్రమాల్లో మన జిల్లా, రాష్ట్రంలో ఆదర్శవంతంగా తయారు చేయాలని సూచించారు. ఎరువులు, విత్తనాల లభ్యత పట్ల ఎటువంటి ఫిర్యాదులు రాకుండా మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విత్తనాల నాణ్యత చాలా కీలకంగా పరిగణించాలని, ఎక్కడ కల్తీ విత్తనాలు విక్రయం జరగకూడదనీ, ఎరువులు, విత్తనాల లభ్యత లేక రైతులు లైన్ లో ఉన్నారు అనే మాట ఖమ్మం జిల్లాలో రావడానికి వీలు లేదని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులకు తన పరిధిలోని రైతుల గురించి సంపూర్ణ సమాచారం ఉండాలని అన్నారు. 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసి, వ్యవసాయ రంగ ప్రాధాన్యతను తెలియజేసిందని, ప్రతి మండల వ్యవసాయ అధికారి తన పరిధిలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. జిల్లాలో ఎరువులు, విత్తనాల స్టాక్ లభ్యత వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ కావాలని అన్నారు. మన దేశం ప్రతి సంవత్సరం వేల కోట్ల విలువ చేసే ఆయిల్ పామ్ దిగుబడి చేసుకుంటున్నదని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ పంట ఎక్కువ మొత్తంలో విస్తరించాలని అన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యం చేరుకోవాలని, ప్రతి క్లస్టర్ కు ఒకే రకమైన లక్ష్యాలు కాకుండా స్థానిక పరిస్థితుల కనుగుణంగా ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను నిర్దేశించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తనకు కేటాయించిన ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేయాలని, రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. వరి పంట వైపు మాత్రమే రైతు మొగ్గు చూపకుండా లాభసాటి పంటల సాగు జరిగేలా చూడాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చిన రైతుల నుండి, రైతు వాటా డీడీలు తీసుకోవాలని, ప్రభుత్వం నుంచి అవసరమైన మంజూరు పత్రాల జారీ వెంటనే జరిగేలా చూడాలని అన్నారు. ఆధునిక సాంకేతికత ద్వారా వ్యవసాయం సాగు చేయడం వల్ల రైతులకు కలిగే లాభాలను వివరించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు వారి పరిధిలో ఎరువుల వినియోగం తగ్గించడం, నేచురల్ ఫార్మింగ్ పెంచడం, సాగు దిగుబడి పెంచడం వంటి అంశాలపై దృష్టి సారించి రైతులకు తరచూ అవగాహన కల్పించాలని అన్నారు. పొలం మధ్యలో ఫిష్ పాండ్ అభివృద్ధి చేయడం వల్ల వచ్చే లాభాల గురించి రైతులకు వివరించాలని అన్నారు. ప్రతి ఇంచ్ భూమి పూర్తి స్థాయిలో వాడుతూ రైతుల ఆదాయం పెంచెందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నేచురల్ ఫార్మింగ్ జరిగే పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తానని అన్నారు. జిల్లాలో ఇతర రైతులకు కూడా నేచురల్ ఫార్మింగ్ పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. నేచురల్ ఫార్మింగ్ చేసే రైతులతో సాధారణ రైతులకు అవగాహన కల్పన కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఇంచార్జ్ జిల్లా ఉద్యానవన అధికారి ముత్యాలు, కూసుమంచి, వైరా, ఖమ్మం అర్బన్, సత్తుపల్లి, మధిర ఏడిఏలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, హార్టికల్చర్ అధికారిణి అనిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన నిర్మించుకోవాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**ఉచిత ఇసుక, మట్టి అందజేస్తాం**
**మంజూరు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వెంటనే చేపట్టాలి**
**సత్తుపల్లి, పెనుబల్లి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**నవభారత్,ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో జూన్ 28**

గ్రౌండింగ్ అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సత్తుపల్లి మండలం కొత్తూరు, పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర గ్రామాల్లో పర్యటించి, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతి ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. లబ్దిదారులతో సమస్యలు ఉన్నాయా, ఇసుక ఉచితంగా ఇస్తున్నారా, అధికారుల సహకారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మంజూరు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వంద శాతం చేయాలన్నారు. ముగ్గు వేయించి, రికార్డు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సత్తుపల్లి మండలానికి 576 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 467 ఇండ్లు నిర్మాణాలు ప్రారంభం అవగా, పెనుబల్లి మండలంలో 612 మంజూరయిన ఇండ్లలో 541 ఇండ్లు నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మండలానికి ఎంత మేర ఇసుక, మట్టి అవసరమో, ముందుగానే డంప్ చేసుకోవాలని, ఎఇ ద్వారా సంబంధిత తహసీల్దార్ కూపన్లు జారీచేస్తారని, అట్టి కూపన్లతో లబ్ధిదారులు పొందవచ్చని అన్నారు. ప్రతి సోమవారం నిర్మాణాలు పూర్తయిన లబ్ధిదారులకు డబ్బులు వారి ఖాతాల్లో జమ అవుతాయన్నారు. కొత్తూరు గ్రామంలోని రేకుల కాలనీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసుకొని, ఇందిరమ్మ ఇండ్ల కాలనీగా రూపుదిద్దుకోవాలని కలెక్టర్ అన్నారు. నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకొని గృహ ప్రవేశానికి పిలవాలని లబ్ధిదారులతో అన్నారు.

కలెక్టర్ క్షేత్ర పరిశీలన సందర్భంగా కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, ఎంపిడిఓలు నాగేశ్వరరావు, అన్నపూర్ణ, తహశీల్దార్లు సత్యనారాయణ, నారాయణ మూర్తి, హౌజింగ్ ఏఇ లు పవన్ కళ్యాణ్, కమల్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# బీసీ నిరుద్యోగ యువత మెరుగైన ఉపాధికి వినియోగించుకోవాలి

**నవభారత్, భద్రాద్రి కొత్తగూడెం జూన్ 28**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని తెలంగాణ అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ (టిజిఎంబిసిడిసి), హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎంబీసీ నిరుద్యోగ యువతీ యువకులకి వివిధ (సాఫ్ట్ కిల్స్ ట్రైనింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్, రెజ్యూమ్ బిల్డింగ్, కమ్యూనికేషన్ ఫౌండేషన్, మాక్ ఇంటర్వ్యూ, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ బిల్డింగ్ అండ్ మెంటల్ వెల్ బీయింగ్ ట్రైనింగ్) తదితర అంశాలపై హైదరాబాద్ లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఇ.ఇందిర శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ శిక్షణ (04) రోజులు ఇవ్వబడుతుందని, శిక్షణ సమయంలో అభ్యర్ధులకు ట్రావెలింగ్ అలవెన్స్, భోజన మరియు వసతి సదుపాయం కల్పించబడుతుందని, అర్హతలు:- 1. వయస్సు. 21 నుండి 30 సంవత్సరాల వరకు, 2. విద్యార్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత, 3. ఆధార్ కార్డు, 4. కుల ధృవీకరణ పత్రం (ఎంబిసి 36 కులాల వారు మాత్రమే), 5. ఆదాయ ధృవీకరణ పత్రం: (గ్రామీణ ప్రాంతంలో రూ.1.50 లక్షల వరకు మరియ పట్టణ ప్రాంతంలో రూ.2.00 లక్షల వరకు ఆదాయం కలిగి ఉండాలని తెలిపారు. అభ్యర్థులు 2025 జూన్ 28వ తేదీ నుండి 2025 జూలై 12వ తేదీ వరకు (15రోజులు) ఆన్-లైన్ వెబ్ సైట్ %స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% ద్వారా దరఖాస్తు చేసుకొని, దరఖాస్తు ఫారాలకు సంబంధిత ధృవపత్రాలను జతపరిచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బిసి అభివృద్ధి అధికారి కార్యాలయం, సమీకృత జిల్లా కార్యాలయముల భవనంలో (ఐడిఓసి, ఎస్ -27, రెండవ అంతస్తు, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో 2025 జూలై 14వ తేదీ సాయంత్రం 5:00 గంటలలోగా సమర్పించాలని తెలియజేశారు. ఈ శిక్షణను జిల్లాలోని ఎంబీసీ నిరుద్యోగ యువతీ యువకులు మెరుగైన ఉపాధికి వినియోగించుకోవాలని, మరిన్ని వివరాలకు జిల్లా బిసి అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సంప్రదించగలరని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఇ.ఇందిర ప్రకటనలో కోరారు.

## నేడు డయల్ యువర్ డిఎం



**నవభారత్, భద్రాచలం జూన్ 28**

భద్రాచలం డిపో పరిధిలో వివిధ రూట్లలో గల సమస్యలను సూచనలను తెలియజేయుటకు డయల్ యువర్ డీఎం ప్రోగ్రాం పెట్టినట్లు భద్రాచలం డిపో మేనేజర్ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆదివారం ఉదయం 11 నుండి 12 గంటల వరకు ప్రయాణికులు ప్రజలు తమ సమస్యలను సూచనలను 9959225960కి ఫోన్ చేసి తెలపాలని ఆయన కోరారు.

## మహా న్యూస్ ఛానల్ దాడికి టిడబ్ల్యూజేఎఫ్ ఖండన

**నవభారత్, హైదరాబాద్ జూన్ 28**

మహా టివి న్యూస్ ఛానల్ పై బిఆర్ఎస్ కార్యకర్తల దాడిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది హైదరాబాద్ నగరం నడిబొడ్డులో ఛానల్ ప్రధాన కార్యాలయంలో జర్నలిస్టులు పని చేస్తున్న సమయంలోనే బిఆర్ఎస్ నాయకులు పెద్ద పెద్ద రాళ్ళతో విధ్వంసానికి పాల్పడడం, బీభత్సం సృష్టించడం సరికాదని ఫెడరేషన్ అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య అన్నారు. ఇది ముమ్మాటికీ మీడియా స్వేచ్ఛపై తీవ్రమైన దాడి అని వ్యాఖ్యానించారు. దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఛలో పూసుగూడెం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్**

**నవభారత్, భద్రాద్రి కొత్తగూడెం జూన్ 28**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పిలుపుమేరకు ఈనెల 30వ తారీకు సోమవారం ఉదయం 11 గంటలకు ములకలపల్లి మండలం పూసుగూడెం సీతారామ ప్రాజెక్టు పంపు హౌస్ వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో భాగంగా సీతారామ ప్రాజెక్టు నీళ్లను పక్క జిల్లాలకు తరలించడానికి నిరసిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పిండ ప్రదానం చేసే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ కార్యక్రమనికి అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ,మహిళ,యువజన నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రతి ఒక్కరు కార్యక్రమానికి హాజరు కావాలని అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్ కోరారు.



## క్లినికల్ శిక్షణ కొరకు జూలై 11లోగా దరఖాస్తు చేసుకోవాలి

**నవభారత్, ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో జూన్ 28**

ఇంటర్మీడియట్ ఎం.పీ.హెచ్.డబ్ల్యూ. (ఫిమేల్ ) ఒకేషనల్ కోర్సులో మార్చి 2020 నుండి ఉత్తీర్ణులైన వారికి ఖమ్మం జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు తిరుమలాయపాలెం, సత్తుపల్లి, మధిర నందు ఒక సంవత్సరం క్లినికల్ శిక్షణ అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు ఆసుపత్రి పేరునా డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. రవి బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు తమ బయోడేటా ఫారంతో పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జూలై 11 లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**వైద్య శాఖ ప్రజలకు సేవా దృక్పథంతో పని చేయాలి**
**నూతన ప్రాంతీయ ఆసుపత్రి అందుబాటుతో ప్రజలకు మరిన్ని వైద్య సౌకర్యాలు**
**సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**నవభారత్, ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో జూన్ 28**

ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య శాఖ సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ప్రభుత్వం పేదల వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శనివారం తనిఖీ చేశారు. ఆస్పత్రి అంతా కలియతిరిగి, స్కానింగ్ గది, జనరల్ ఓపి, డ్రెస్సింగ్ రూం, ఇంజక్షన్ రూం, ఎక్స్ రే రూం, డెంటల్ విభాగం, ఫార్మసీ, డయాలసిస్ వార్డులను లను పరిశీలించారు. ఏఎన్సి రిజిస్ట్రేషన్, ఎన్సిడి సర్వే గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు గురించి అడిగి, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. పిల్లల వైద్యులు ఉన్నారా, ఏ ఏ విభాగాల వైద్యుల అవసరం ఉన్నది అడిగి తెలుసుకున్నారు. స్కానింగ్, ఎక్స్ రే విభాగంలో టెక్నీషియన్ లు ఉన్నది, ఇంకా ఏమేం అవసరాలు ఉన్నది ఆడిగారు. నాల్గవ తరగతి సిబ్బంది సరిపోను ఉన్నట్లు, క్రొత్త భవనానికి తగ్గట్లు పారిశుద్యానికి మరింత సిబ్బంది నియమించుకోవచ్చన్నారు. పారా మెడికల్ సిబ్బంది వివరాలు అడిగారు. అందుబాటులో ఉన్న మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల నిల్వలు సరిపడా ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉండాలని తెలుపుతూ, ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. జనరల్ ఓపి ఆన్ లైన్ లో జరుగుతుందా, మాన్యువల్ గా జరుగుతుందా అని అడిగగా, రెండు విధాలుగా జరుగుతున్నట్లు వైద్యాధికారులు సమాధానం ఇచ్చారు. ఆన్ లైన్ ఓపి నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. డయాలసిస్ విభాగం ద్వారా ప్రతి రోజు 20 మందికి డయాలసిస్ చేపడుతున్నట్లు, ఏరియా ఆసుపత్రి పరిధిలో 41 మంది రోగులు డయాలసిస్ కొరకు నమోదైనట్లు, వీరే రిపీటెడ్ గా వస్తున్నట్లు తెలిపారు. వ్యాధి వచ్చాక కాక, రాకుండా నియంత్రణ చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఆహారం, జీవన శైలి పై చైతన్యం తేవాలని కలెక్టర్ అన్నారు. పెయిన్ కిల్లర్ల వాడకం తగ్గించాలని, మెడికల్ షాపులు పెయిన్ కిల్లర్ల అమ్మకంపై నియంత్రణ చేయాలని అన్నారు. ఏరియా ఆసుపత్రికి కావాల్సిన పరికరాలు అందజేస్తామని, కాంట్రాక్టు రెన్యూవల్ కు చర్యలు చేపడతామని, ఆసుపత్రిలో జనరల్ సర్జన్ నియామకానికి, అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని, వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై చైతన్యం కలిగించాలని కలెక్టర్ అన్నారు. మందుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యాధికారులు, సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. అంతకుముందు కలెక్టర్, రూ. 34 కోట్లతో నిర్మిస్తున్న ఆసుపత్రి నూతన భవనాన్ని క్షుణంగా పరిశీలించారు. కొత్త భవనంతో ప్రజలకు మరిన్ని వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, చిన్న చిన్న పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. రూ. 25 కోట్లతో నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కళాశాల నూతన భవన పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా డిసిహెచ్ఓ డా. రాజశేఖర్, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు, అధికారులు, తదితరులు ఉన్నారు.



నవభారత్
జాతీయ తెలుగు దినపత్రిక

ఆదివారం 29 జూన్ 2025

# వ్యవసాయ రంగానికి ఇందూర్ కేంద్రబిందువు కాబోతుంది




## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నవభారత్, నిజామాబాద్ ప్రతినిధి జూన్ 28:**

ఇందూర్ కేంద్రంగా ఏర్పాటు చేసే పసుపు బోర్డు కార్యాలయం కారణంగా ఇందూర్ వ్యవసాయ రంగానికి కేంద్ర బిందువుగా మారుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు.

ఇందూర్ నగరంలో పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు.. ఇందూర్ పసుపు రైతుల దశబ్దాల చిరకాల కోరికను పట్టువదలని విక్రమార్కుడిల ఎంపీ ధర్మపురి అరవింద్ సాధించడం జరిగిందన్నారు. ఎంపీగా గెలిపిస్తే పసుపు బోర్డు తెస్తా అని బాండ్ రాసిస్తే ప్రతిపక్షాలు అవహేళన చేసాయని కానీ ధర్మపురి అరవింద్ పసుపు బోర్డు సాధించడమే కాకుండా ఈ జిల్లా రైతు బిడ్డను చైర్మన్ చేసిన ఘనత మన ఎంపీ కి దక్కుతుంది అన్నారు. పసుపు బోర్డు కేంద్రం ప్రకటించడం ఈ జిల్లా రైతు బిడ్డను చైర్మన్ చేయడం ఓర్వలేని ప్రతిపక్షాలు విషం చీమ్ముతూనే ఉన్నాయని అన్నారు. పసుపు బోర్డు ప్రకటించాక కార్యాలయం లేదని ప్రతిపక్షాలు అవహేళన చేసాయని

ప్రతిపక్షాల కళ్ళు చేదిరిపోయేల కేంద్ర హెూంశాఖ మంత్రివర్యులు, రాజకీయ చాణక్యులు పసుపుబోర్డ్ ఇందూర్ కి రావడంలో కీలక పాత్ర పోషించిన అమిత్ షా చేతుల మీదుగా ఈ నెల 29 ఆదివారం రోజు మన ఇందూర్ జిల్లా కేంద్రంలో బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం చేయటం జరుగుతుందన్నారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటలకు పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రైతు మహా సమ్మేళన కార్యక్రమం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది కాబట్టి ఇందూర్ జిల్లా ప్రజలందరు ముఖ్యంగా రైతు సంక్షేమన్ని కోరుకునే ప్రతి ఒక్కరు సభలో పెద్దఎత్తున పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నాణ్యమైన విద్యను మెరుగైన భోజనాన్ని అందించాలి

### తాడూర్ కేజీబీవీ పాఠశాలలో జిల్లా కలెక్టర్ పరిశీలన
### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నవభారత్, నాగర్ కర్నూలు జిల్లా బ్యూరో జూన్ 28**

నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను, మేడిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తాడూర్ కేజీబీవీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో, ఉపాధ్యాయులతో మాట్లాడారు, పాఠశాల విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల బోధన పాఠ్య పుస్తకాలు తదితర అంశాలను తరగతి గదిలో విద్యార్థులతో జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకుని, విద్యా బోధనను గమనించారు. వంటగది సామాగ్రి పప్పు దినుసులు వంట నూనె సంబంధించినవి నాణ్యత పరిమాణాలతో ఉండాలని, బాలికలకు మోను ప్రకారం భోజనం అందించాలని, పాఠశాల పరి సరాలను పరిశుభ్రంగా ఉంచాలని పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని పాఠశాల ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కేజీబీవీలో ఈ విద్యా సంవత్సరం నుండి ఇంటర్ తరగతులు ప్రారంభమైన సీఈసీ ఇంటర్మీడియట్ విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఇంటర్మీడియట్ బోధన పద్ధతులు పుస్తకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

కేజీబీవీలో ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభమైనందున అదనపు తరగతి గదుల మంజూరు, సోలార్ హీటర్ రిపేరు, పాఠశాల లోపలి ఆవరణలో ఫ్లోరింగ్ మరమ్మతులు, కేజీబీవీ ప్రాంగణం క్రీడా స్థలంగా మార్చేలా గ్రౌండ్ లెవెలింగ్, నీటి వసతి సౌకర్యాలపై కేజీబీవీ ప్రత్యేక అధికారిణి విజయ జిల్లా కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ సందర్భంగా సానుకూలంగా స్పందించి వసతుల కల్పనకు హామీ ఇచ్చారు. ఇంటర్మీడియట్లో 80 మందికి గాని 70 మంది నమోదు అయ్యారని మిగిలిన 10 మంది విద్యార్థినిలను నమోదు చేయించి 100 శాతం నమోదు ప్రక్రియను చేపట్టాలని కలెక్టర్ ప్రత్యేక అధికారిని ఆదేశించారు. కేజీబీవీ బాలికల భద్రత విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, బాలికల విద్యతోపాటు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ వెంట కేజీబీవీ ప్రత్యేక అధికారిని విజయ, తదితరులు ఉన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ట్రైనీ కలెక్టర్






**నవభారత్, చంద్రుగొండ జూన్ 28**

చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ట్రైనీ కలెక్టర్ సౌరత్ శర్మ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో ఉన్న అటల్ టింకరింగ్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ పరిశీలించారు. అనంతరం విద్యార్థుల వద్దకు వెళ్లి పాఠశాలలో విద్యాబోధన ఎలా జరుగుతుందని, మధ్యాహ్న భోజనం ఎలా ఉంది, అని నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు అద్భుతంగా ఉన్నాయని. ముఖ్యంగా ల్యాబ్ ను మంచిగా ఏమైనా సైన్స్ పరికరాలు కావాలంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పాఠశాల మొత్తం కలియతిరిగి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎండి వాజీద్, అకాడమిక్ మానిటింగ్ అధికారులు నాగరాజు, శేఖర్, సీఎంఓ ఎస్కే సైదులు, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మధుసూదన్ రావు, లక్ష్మణరావు, సృజన, కైసర్ బేగం, కాంప్లెక్స్ సిఆర్పి సేవియా, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.






# ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం పెంచాలి

### మేడిపూర్ పాఠశాలలో ఏ ఐ బోధన వసతులపై
### పదో తరగతి ఫలితాల విశ్లేషణ
### ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్య



**నవభారత్, నాగర్ కర్నూలు జిల్లా బ్యూరో జూన్ 28**

శనివారం నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండలం లోని మేడిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల వసతులను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ బోధనా ప్రక్రియలను కలెక్టర్ పరిశీలించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధన పద్ధతులను ఈ సంవత్సరం కూడా కొనసాగించాలని కలెక్టర్ విద్యార్థులను ప్రశ్నించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతులను సమర్ధవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అందించిన ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, ఉచిత నోటు పుస్తకాలు పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ అందించారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు మంజూరైన అటల్ టింకరింగ్ సైన్స్ ల్యాబ్ ను ఏర్పాట్లకు కావలసిన తరగతి గదిని పరిశీలించారు. గత సంవత్సరం పాఠశాలలో పదవ తరగతిలో నమోదైన ఉత్తీర్ణత శాతం సాధించిన వివరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు త్యాగరాజు గౌడ్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పదో తరగతిలో గత సంవత్సరం 51 మంది విద్యార్థులకు గాను 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయినా నలుగురు విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షల ద్వారా ఉత్తీర్ణత సాధించారని, పదో తరగతిలో ఉతీర్ణత సాధించిన విద్యార్థులందరూ ఇంటర్మీడియట్ విద్యకు వివిధ గురుకుల, ప్రభుత్వ కళాశాలల్లో చదివేందుకు నమోదయ్యారని ప్రధానోపాధ్యాయుడు కలెక్టర్ కు వివరించారు. పాఠశాలలో 213 మంది విద్యార్థులు 13 మంది ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. పాఠశాల బాల, బాలికల విద్యార్థులకు మరుగుదొడ్లు నిర్మించాలని ప్రధానోపాధ్యాయుడు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. వెంటనే బాలికలకు మూడు యూనిట్లు, బాలురలకు నాలుగు యూనిట్లు మరుగుదొడ్లు మంజూరు అయ్యేలా ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

పాఠశాలలో ఖాళీగా ఉన్న ఇంగ్లీషు సబ్జెక్ట్ ఉపాధ్యాయుడిని వర్క్ అడ్జస్ట్మెంట్ ద్వారా ఆంగ్ల ఉపాధ్యాయుడిని నియమించాలని డిఈవోకు ఆదేశాలు జారీ చేస్తానని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట మేడిపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు త్యాగరాజు గౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, సూర్య చైతన్య తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను.

నవభారత్ జాతీయ తెలుగు దినపత్రిక గత 15 సం॥ లుగా పాఠకుల ఆదరాభిమానాలు పొందుతూ అంచెలంచెలుగా ఎదిగి దినదినాభివృద్ధి చెందుతూ 16 సం॥లో అడుగు పెట్టి, ప్రతిరోజూ కొన్ని లక్షల మంది వీక్షిస్తున్న నవభారత్ జాతీయ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో రిపోర్టర్‌గా పని చేయుటకు అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.

నవభారత్
జాతీయ తెలుగు దినపత్రిక

జి. వెంకటేశ్వర్లు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్
సెల్: 9849128915

# 1-1-508/1/A, Gandhi Nagar, Musheerabad Hyd-20

Printer, Publisher and Owned by THOOM NIKHIL Published from: H. No:1-1-650/7/A, Gandhinager, Musheerabad, Hyderabad-500029